Regd: No H. 034 Andhra Janatha Hyderabad

DIR. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

ఫైలట్ మరియు స్వాన్ పెన్నులకు
పెన్ కార్నర్
బ్యాంక్ స్ట్రీట్ (సుల్తాన్ బజార్) హైదరాబాద్
అన్ని విధములైన రిపేర్లు చేయబడును
బంగారు పాళీలకు లెంగి పాయింటు పెట్టుట
మా ప్రత్యేకత
(Khan & Sons)

200243

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

తండ్రి – కొడుకూ తల్లి – కోడలూ
అందరూ చదివి ఆనందించ గలిగే
గీతా తాత్పర్య బోధిని
శ్రీ అనుముల రామశర్మ ప్రణీతము
20 చిత్రపటములతో 3 రు
రాయలు అండ్ కో. మద్రాసు

సంపుటి 5 హైదరాబాద్, శుక్రవారం 4-9-1959 నం. 71

హౌరాలో అల్లర్లను అణచి వేయడానికి సైనిక దళాల ప్రవేశం

దౌర్జన్యాలు మితిమీరగా పట్టణం అంతటా గస్తీ ఏర్పాట్లు

పోలీసు కాల్పులలో ఆరుగురి మరణం: కలకత్తాలో కూడా కల్లోల పరిస్థితి

కలకత్తా, సెప్టెంబర్ 3

హుగ్లీ, పశ్చిమ ఒడ్డున గల పారిశ్రామిక పట్టణం హౌరాలోను, దాని సివార్లలోను చెలరేగిన అల్లరను అరికట్టడంలో సివిల్ అధికారులకు సహాయం చేయటం నిమిత్తం నేడు సైన్యాన్ని పిలిపించారు.

సైనిక దళాలు సాయంత్రం 5 గంటలనుంచి రంగంలో ప్రవేశించటం మొదలైనదని, కీలక స్థలాలలో అవి స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నవని నేడొక అధికార ప్రకటనలో వెల్లడించారు. హౌరా రైల్వే టెర్మినస్ వద్ద, పరిసర సంస్థల వద్ద కూడా సైనిక దళాలు నిలబడ్డాయి.

హౌరాలోను, దాని సివార్లలోను అనేక చోట్ల గృహ దహనాలు, లూటీలు జరగటం వల్లను, పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య అనేక సార్లు ఘర్షణ జరగటం వల్లను, సైన్యాన్ని పిలవాలసి వచ్చింది. అంతకు ముందు దౌర్జన్య చర్యలకు పూనుకొన్న ప్రదర్శకుల గుంపులను చెదర గొట్టడానికి పోలీసులు కనీసం 50 సార్లు తుపాకి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల ఫలితంగా అధమం 6 గురు మరణించారని, ఒక పోలీసు జవాన్ కత్తిపోట్లకు బలియైనాడని తొలి వార్తలు తెలిపినవి.

హౌరానుంచి, హౌరా స్టేషన్‌కు తూర్పు, ఈశాన్య రూట్లలో నడిచే ట్రెయిన్ సర్వీసులన్ని నేడు ఉదయం నిలిపి వేశారు. మళ్ళీ సాయంత్రం 4 గంటలకు వాటిని ప్రారంభించారు. కాని రాష్ట్రీ వ్యాప్తంగా హర్తాళ్ జరుగుతున్న కారణంగా రైలు సర్వీసులను మళ్ళీ నిలిపి వేసారు.

హుగ్లీ ఆవలి ఒడ్డున ఉన్న కలకత్తా నగరంలో కూడా పరిస్థితి కల్లోలంగానే ఉన్నది. ఉత్తర, నైరుతి భాగాలలో పోలీసులు అధమపక్షం ఐదుసార్లు భాష్పవాయు ప్రయోగాలు, తుపాకి కాల్పులు జరిపారు. ఆయితే, సివిల్ అధికారులు, పోలీసులే ఇంకా శాంతి భద్రతలను నెలకొల్పే భాధ్యతను నిర్వహిస్తున్నారు. కాని, అవసరమైతే రంగంలో ప్రవేశించటానికి సైన్యం సిద్ధంగా ఉన్నది. ఈ రోజు జరిగిన కాల్పులలో ఎనిమిది మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

కలకత్తా విద్యార్థుల ప్రతిజ్ఞ

కలకత్తా, సెప్టెంబర్ 3

దేశానికి క్లిష్ట పరిస్థితి దాపురించినప్పుడు ఎట్టి అవాంతరాన్నైనా ఎదుర్కొనగలమని ఇక్కడ ఒక విద్యార్థి గృహానికి చెందిన 21 మంది యువకులు ప్రతిజ్ఞ పూనారు.

స్వకీయ రక్తంతో సంతకాలు చేసి పై విద్యార్థులు తమ ప్రతిజ్ఞా పత్రాన్ని ప్రధాని శ్రీ నెహ్రూకు పంపారు.

"మాతృభూమి రక్షణ కోసం చివరి బొట్టు వరకు రక్తాన్ని ధారపోయగలమని భారతీయులు ప్రపంచానికి నిరూపించాలి" అని యువకులు లేఖలో పేర్కొన్నారు.

హిమాలయ సరిహద్దుల మీదుగా కమ్యూనిస్టుల దాడిని నిరోధించిన పక్షంలో ఆగ్నేయాసియా అంతటినీ కమ్యూనిజం నుంచి రక్షించినట్లు కాగలదని కూడా విద్యార్థులు పేర్కొన్నారు.

భారత, చైనా సరిహద్దువివాదం పరిష్కారానికి సమితి తోడ్పాటు

ప్రధాన కార్యదర్శి డాగ్ హేమర్ షెల్డ్ సూచన

రియోడి జానెరియో, సెప్టెంబర్ 2

భారత, చైనా వివాదాల పరిష్కారానికి ఐక్యరాజ్య సమితి "ఉపయోగ పడవచ్చునని" సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డాగ్ హేమర్ షెల్డ్ నేడిక్కడ అన్నారు.

ఐదురోజుల అధికార పర్యటనపై నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ హేమర్ షెల్డ్ నేడు విలేఖరులతో మాట్లాడుతూ సరిహద్దు సంఘటనల గురించి ఇంత వరకు అందిన సమాచారం అసంపూర్ణంగాను, పరస్పర విరుద్ధంగాను ఉన్నదని అన్నారు.

"కాని ఒకవేళ భారత దేశం సమితికి విజ్ఞప్తి చేసిన పక్షంలో మేము ఉపయోగ పడవచ్చు. అయినప్పటికీ ఇండియా ఏమీ అనలేదు. గనక నేను కూడా ఏమీ అనజాలను" అని ఆయన అన్నారు.

సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్య గురించి ప్రశ్నించగా ఆ విషయంపై చర్చలు సాగుతూనే ఉంటాయని, అయిసప్పటికీ ప్రస్తుత అభిప్రాయాలలో పెద్ద మార్పువచ్చే అవకాశాలేమీ లేవని ఆయన అన్నారు.

నగరానికి 12వ తేదీన నంబూద్రిపాద్ రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 3

కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. శ్రీ నంబూద్రిపాద్ అదేరోజున నగరంలో జరుగనున్న బహిరంగసభలో ప్రసంగిస్తారు. – స్టా. వి.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 3	
నేటి ప్రారంభ ధర	32.33
నేటి ముగింపు ధర	32.35

రాష్ట్రంలో వరద నివారణ పథకాలు

హెచ్చు మొత్తంకోసం కేంద్రానికి రాష్ట్రీ ప్రభుత్వం విజ్ఞప్తి

రాజమండ్రి, సెప్టెంబర్ 3

వరద నివారణ పథకాలక్రింద మరికొంత మొత్తాన్ని కేటాయించ వలసిందిగా రాష్ట్రీ వరద నిరోధ బోర్డు కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గత ఆదివారంనాడు ఇక్కడ ప్రకటించారు.

రానురాను ప్రతి సంవత్సరం వరదల వల్ల రాష్ట్రానికి మరింత నష్టం జరుగుతున్నదని ఆయన అన్నారు.

పురపాలక సంఘం సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానంలో ఆయన పై విధంగా అన్నారు.

ధవళేశ్వరం ఆనకట్ట తలుపులఎత్తు అరుఅడుగులకు పెంచటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం వర్తమాన సంవత్సరం బడ్జెట్‌లో నామకార్థం వంద రూపాయలను మంజూరు చేసినదని ఆయన తెలియజేసారు.

ఆనకట్ట తలుపులఎత్తు పెంచాలని స్వర్గీయ కళా వెంకటరావుగారు వాదించారని, ఉభయ గోదావరి జిల్లా ప్రజలు ఇతోధికంగా రుణసహాయం చేయాలనీ ఆయన అన్నారు.

కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వి. సత్యానందం స్వాగతపత్రాన్ని సమర్పించారు

శాంతికి దెబ్బ

చైనా సైనిక చర్యలపై రాజాజీ ప్రకటన

మద్రాసు, సెప్టెంబర్ 3

భారత సరిహద్దులలో దురాక్రమణ జరపటం ద్వారా చైనా శాంతికి చాలా హానికలుగ జేసిందని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడొక ప్రకటనలో ఉద్ఘాటించారు.

చైనా చర్యలను పురస్కరించుకొని, పశ్చిమ రాజ్యాలు, ముఖ్యంగా అమెరికా, చైనా అంటే ఆసియా అంతటా భయం పుట్టేటట్టు చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారనీ, పశ్చిమ రాజ్యాల వారి ఈ పన్నాగంలో మనం పడరాదని శ్రీ రాజగోపాలాచారి హెచ్చరించారు. అయితే, సోవియట్ రష్యా ఈ పరిస్థితిని గమనించి, వెంటనే చర్యతీసుకోగలదని తాను ఆశిస్తున్నానని కూడా రాజాజీ అన్నారు.

భారత దేశ మేధావులలో కొందరు పశ్చిమ రాజ్యాల వైపు మొగ్గాలని, మరికొందరు కమ్యూనిస్టు కూటమివైపు మొగ్గాలని అంటారని కాని ఇండియా మొత్తంపై చూస్తే, శ్రీ నెహ్రూ తటస్థ విధానాన్నే దేశం పూర్తిగా బలపరుస్తున్నదని రాజాజీ అన్నారు.

వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

కలకత్తాలో సైనిక దళాలను పిలిపించారన్న వార్తలను పురస్కరించుకొని ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలకు నేడు లోక్ సభలో స్పీకర్ అనుమతి నిరాకరించారు.

వాయిదా తీర్మానాలపై మాట్లాడుతూ, తనకు మధ్యాహ్నం 1-30 గంటలకు తెలిసిన సమాచారాన్ని బట్టి కలకత్తాలో సైనిక దళాలు రంగంలో ప్రవేశించలేదని, అయితే అవి సహాయపడటానికి సిద్ధంగా ఉన్నాయని ప్రధాని నెహ్రూ అన్నారు.

మామూలు సాంప్రదాయం ప్రకారం వర్తాళ్ సాయంత్రం 6 గంటలకు ముగిసినప్పటికీ, గత సోమవారం నుంచి నిలిపివేసిన ట్రామ్, బస్సు సర్వీసులు నిలిపివేయబడే ఉన్నాయి.

నగరం దాదాపు అన్ని ప్రాంతాలలో వీధులు నిర్మానుష్యమైనవి. గస్తీ తిరుగుతున్న పోలీసు కారులు గాక, అడపాతడపా ఒకటి రెండు కార్లు, టాక్సీలు మాత్రమే కనిపిస్తున్నవి.

నగరం అంతటా సమ్మె, హర్తాళ్

కలకత్తా, సెప్టెంబర్ 3

కలకత్తా నగరంలోను, పరిసర పారిశ్రామిక ప్రాంతాలలోను నేటి ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్మికుల సమ్మె, హర్తాళ్ జరిగాయి. రోడ్లమీద ఎక్కడా రిక్షాలు గాని, టాక్సీలుగాని లేవు, బస్సులు, ట్రామ్ సర్వీసులు మొన్న సోమవారం నుంచి ఇంకా నిలిపివేయబడేఉన్నాయి. వ్యాపారస్తులు దుకాణాలన్నిటినీ మూసివేశారు. సీల్డా, హౌరా మధ్య ట్రెయిన్ సర్వీసులన్నీ (నేటి ఉదయం నుంచి) దాదాపు నిలిపివేయబడ్డాయి.

ఆటో నిరోధక సంఘం, వామపక్ష లేబర్ యూనియన్ల కార్యాచరణ సమితి పిలుపును పురస్కరించుకొని నగరంలో నేడు రెండు సమ్మె, హర్తాళ్ జరిగాయి. ప్రజా సోషలిస్టు పార్టీ నాయకత్వం ప్రకటన

(మిగతా 4వ పేజీలో)

విదేశ రాయబారులతో దలైలామా చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

"హైదరాబాద్ భవనంలో" తనను కలుసుకోవటానికి వచ్చిన బ్రిటిష్, జపాన్, ఫిలిప్పైన్స్ రాయబారులతో దలైలామా నేడు సంప్రదింపులు జరిపారు.

టిబెట్ సమస్య ఐక్యరాజ్యసమితికి నివేదించాలని దలైలామా నిర్ణయించటం, దృష్ట్యా, నేటి సమావేశాలకు చాలా ప్రాముఖ్యం ఇస్తున్నారు. టిబెట్ విషయాన్ని ప్రపంచ సంస్థలో చర్చకు తీసుకురావటానికి ఏదేశం ముందుకు వస్తుందా అని దలైలామా చూస్తున్నారు.

టిబెట్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో చర్చకు పెట్టడానికి ఇండియా పూనుకొన్నదని ప్రధాని నెహ్రూ కొద్దిరోజుల క్రితం స్పష్టం చేసారు.

కేరళ విద్యాచట్టం

త్రివేంద్రం, సెప్టెంబర్ 3

కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు కేరళ విద్యాచట్టంలోని వివాద గ్రస్తమైన అంశాలను చర్చించటానికి గాను పాఠశాలల మేనేజర్లు, ఉపాధ్యాయుల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తున్నది.

రెండవ ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు

ప్లానింగ్ కమిషన్‌కు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

ముగ్గురు డిప్యూటీ మంత్రులతో సహా, పార్లమెంట్‌లోని ఆంధ్ర ప్రాంత సభ్యులు ఆరుగురు నేడు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారిని, సభ్యుడు శ్రీ సి. ఎమ్. త్రివేదిని కలుసుకొని పోచంపాడు ప్రాజెక్టును ద్వితీయ ప్రణాళికలోనే చేర్చాలని విజ్ఞప్తిచేసారు.

ప్రాజెక్టును గూర్చి రాష్ట్రీ ఛీఫ్ ఇంజనీర్ మాత్రమే నివేదిక పంపారనీ, రాష్ట్రీ ప్రభుత్వం కూడా ఇంకా ప్రాజెక్టును గూర్చి నివేదిక రాలేదనీ శ్రీ వి. టి. కృష్ణమాచారి సభ్యులకు తెలియజేసారు. రాష్ట్రీ ప్రభుత్వం త్వరలోనే నివేదికను పంపగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ప్రాజెక్టు నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయపడినదనీ, ప్రాజెక్టు వల్ల తెలంగాణాలో 8,50,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభించగలదనీ ప్రతినిధివర్గం ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షునికి తెలియజేసారు. ప్రాజెక్టు క్రింద సాగు ప్రాంతంలో ఎకరా పంట కూడా మిగతా చోట్లకంటే ఎక్కువని వారు తెలియజేశారు.

ప్రాజెక్టు స్థలంలో రవాణా, వార్తా సౌకర్యాలన్నీ ఉన్నందువల్ల అందుకోసం ప్రత్యేకించి ఖర్చుచేయ నవసరం లేదనీ ప్రతినిధి వర్గం తెలియజేసారు.

దేవనూర్ ప్రాజెక్టుక్రింద కేటాయించిన 9.5 కోట్ల రూపాయలను పోచంపాడు ప్రాజెక్టుకు మార్చవచ్చుననీ, మిగతా మొత్తాన్ని తెలంగాణా సెక్యూరిటీలతో పూడ్చుకోవచ్చుననీ ప్రతినిధి వర్గ సభ్యులు సూచించారు.

ముగ్గురు ఉప మంత్రులు గాక ప్రతినిధివర్గంలో శ్రీ హెచ్. సి. హెడా, శ్రీ అన్వర్ ఆలీఖాన్, శ్రీ ఇ. మధుసూధనరావుగార్లు కూడా ఉన్నారు.

కేరళ విశ్వవిద్యాలయం

త్రివేంద్రం, సెప్టెంబర్ 3

కేరళ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ పదవికి డాక్టర్ జాన్ మత్తాయ్ సమర్పించిన రాజీనామాను ఛాన్సలర్ శ్రీ బూరుల రామకృష్ణరావుగారు అంగీకరించారు. నేడు అధికారికంగా ఆయన పదవీచ్యుతుడయ్యారు.

సికింద్రాబాద్–ద్రోణాచలం మార్గంలో రాత్రి రైళ్ళ రాకపోకలు రద్దు

హైదరాబాద్, సెప్టెంబర్ 3

సికింద్రాబాద్–ద్రోణాచలం మార్గంలో రేపటి నుంచి రాత్రిపూట పాసింజర్ రైళ్ళ రాకపోకలను రద్దు చేసినట్టు రైల్వే శాఖ ప్రకటించినది. వర్షాల పల్లపై చర్యను గైకొన్నారు.

సికింద్రాబాద్ – బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ కొత్తగా ప్రకటించిన వేళల ప్రకారం నడుస్తుంది.

లావోస్ రాజధాని రక్షణకు రాయల్ సైన్యాలసన్నాహాలు

వియన్‌టైన్, సెప్టెంబర్ 3

పాథెట్ లావోస్ కమ్యూనిస్టు తిరుగుబాటుదార్ల దళం దక్షిణ దిశగా తరలివస్తున్న మీదట రాజధాని వియన్‌టైన్ నగర సంరక్షణకు రాయల్ సైన్యాలు సన్నాహాలు సాగిస్తున్నాయి.

ఉత్తర వియత్నాం సరిహద్దు నుంచి కమ్యూనిస్టు తిరుగుబాటుదారులు తరలివస్తున్నట్టు వార్తలు వచ్చాయి. సామ్‌నువా రాష్ట్రంలో తిరుగుబాటుదార్లపై ఎదురు దాడి జరపటానికి వెళ్ళిన రెండు బిటాలియన్లను ఉపసంహరించుకొనటం జరుగుతున్నది.

సామ్‌నువా రాష్ట్రంలో మాంగ్ హెట్ రేవును, 18 గ్రామాలను తిరుగుబాటు దళాలు స్వాధీనం చేసుకొన్నాయి.

తిరుగుబాటు సైన్యాలు సామ్‌నువా పట్టణానికి 12 మైళ్ళ వరకు దగ్గరగా వచ్చినట్టు తెలుస్తున్నది.

సామ్‌నువా రాష్ట్రంలో మాంగ్ హెట్ కోటను కమ్యూనిస్టు తిరుగుబాటుదారులు కైవసం చేసుకొన్నట్టు నిన్నరాత్రి ఇక్కడ రక్షణ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి ఒకరు ప్రకటించారు.

రాయల్ సైన్యాలపై తిరుగుబాటుదారులు ప్రయోగిస్తున్న విమాన విధ్వంసక శతఘ్నులు, మార్టార్లు ఉత్తర వియత్నాంనుంచి వస్తున్నాయని ఆయన అన్నారు.

రాయల్ సైన్యాలు కోటను వదలి అడవుల్లో గెరిల్లా యుద్ధాన్ని సాగిస్తున్నట్టు ఆయన వర్ణించారు.

సికింద్రాబాద్ నగరంలోని యుద్ధ శిక్షణ పాఠశాలలు గురువారంనాడు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, గవర్నర్ సచార్, జనరల్ తిమ్మయ్య, యువరాజ్ కరణ్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తదితర ప్రముఖులతో సంభాషిస్తున్న దృశ్యం.

కాశ్మీర్ వరద బాధితులకు సహాయం

10 వేల రూపాయల చెక్కు సమర్పణ

హైదరాబాద్, సెప్టెంబర్ 3

కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ గౌరవార్థం నిన్నరాత్రి రాజభవన్‌లో గవర్నర్ విందు చేసినప్పుడు, కాశ్మీర్ వరద బాధితుల సహాయార్థం శ్రీమతి లలితా సచార్ ఆయనకు 10 వేల రూపాయల చెక్కు సమర్పించారు.

పై మొత్తాన్ని, వాటిలో బట్టలు మొదలైనవాటిని ఆంధ్రప్రదేశ్ మహిళా సమితి సంస్థ, తదితర మహిళా సంఘాలు కలిసి సేకరించినవి.

వరంగల్ ఆబ్కారి కంట్రాక్టు

బకాయి చెల్లించిన పక్షంలో సహకార సంఘానికి లభించే అవకాశం

హైదరాబాద్, సెప్టెంబర్ 3

("ఆంధ్ర జనత" విలేఖరి)

బకాయి చెల్లించిన ఈ నెల 7 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోగా చెల్లించిన పక్షంలో వరంగల్ గీత పారిశ్రామిక సహకార సంఘానికే వరంగల్ గ్రూపు కాంట్రాక్టు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి గారికి, ఆబ్కారి మంత్రి శ్రీ సంజీవయ్య గారికి పై సంఘం వారు చేసుకొన్న విజ్ఞాపనల ఫలితంగా మంత్రి వర్గం పై నిర్ణయం గైకొన్నది.

నగరంలో యుద్ధ శిక్షణ పాఠశాల ప్రారంభోత్సవం

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 3

ఎంత గొప్ప యంత్రం కాని, ఆయుధం కాని సమర్థత, ఉత్సాహం, కార్యాసక్తి, సమయస్ఫూర్తి, దేశభక్తిగల సైనికులతో సరితూగజాలదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఆసియా అంతటికీ మొట్ట మొదటిదైన భూ-వైమానిక యుద్ధ శిక్షణ స్కూలుకు సికింద్రాబాద్‌లో ప్రారంభోత్సవం చేస్తున్న శ్రీ మీనన్ మన దేశానికి సైనికులు (జవానులు) తెచ్చిన కీర్తిప్రతిష్ఠలు, ఆత్మవిశ్వాసము ఇంకే వర్గంవారు తీసుకొని రాలేదని అన్నారు. సమావేశానికి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ అధ్యక్షత వహించారు.

ఈ స్కూలుకు ప్రారంభోత్సవం జరగటంతో మన మాతృభూమి రక్షణకు సైనికులకు శిక్షణ నివ్వటానికి అవకాశాలు ఏర్పడటం మాత్రమేగాక, మనం ఒక కొత్త రంగంలోకి ప్రవేశించటం కూడా జరుగుతున్నదని అన్నారు.

ఈ సమావేశానికి సైనికాధికారులు సైనికులే కాక మంత్రులు, కాశ్మీర్ సదర్ రియాసత్ శ్రీ కరణ్ సింగ్, జనరల్ శ్రీ నగేశ్, పౌరశాఖాధికారులు మొదలగువారు కూడా హాజరైనారు. సేనాధిపతి జనరల్ తిమ్మయ్య కూడా హాజరైనారు.

రక్షణ మంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: "మన సేనాధిపతులకు విడివిడి తత్వాలేమీ లేవు. వారంతా దేశసేవా భావంతో ఒకచోట బధింపబడి ఉన్నారు. సాంకేతిక సామర్థ్యానికి సంబంధించినంత వరకు కూడా విడివిడిగా ఉన్నప్పటికంటే కలసి ఉన్నప్పుడే వారి సామర్థ్యం అధికంగా ఉంటుందని వారంతా గుర్తించారు. ఇలా అన్నంత మాత్రాన వివిధ సైనిక శాఖలను నిరసించాలని అర్థం కాదు. అభివృద్ధి సాధనలో వారు పరస్పర పోటీ పడటం సైనిక దళాల అభివృద్ధికి దోహదం

(మిగతా 4 వ పేజీలో)

విమానాశ్రయం వద్ద ఆయనకు గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఎయిర్ కమడోర్ శ్రీ కె. ఎల్. సోంధీ, తదితర మిలటరీ ఆఫీసర్లు ఆయనకు ఘనస్వాగతమిచ్చారు.

శ్రీ మీనన్ కేడు ఎమర్జెన్సీ స్టాఫ్ కాలేజీ సందర్శించారు.

తర్వాత శ్రీ మీనన్ గౌరవార్థం గవర్నర్ శ్రీ సచార్ విందు చేశారు. విందుకు సేనాధిపతి జనరల్ తిమ్మయ్య, యువరాజ్ కరణ్ సింగ్, శ్రీ సంజీవరెడ్డి కూడా హాజరైనారు.

తర్వాత శ్రీ మీనన్ మద్రాసుకు, జనరల్ తిమ్మయ్య ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

యువరాజ్ కరణ్ సింగ్ ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబర్ 3

కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ యువరాజ్ కరణ్ సింగ్ నేడు విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

ప్రకటన
ఎల్లోరా సిగరెట్ ఖాళీ పెట్టెను ఒక ఎల్లోరా సిగరెట్‌తో ఎక్స్‌ఛేంజ్ చేసుకోండి.
ఖాళీ పెట్టెలను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవడం మొదలైనవాటినిచేయకూడదని కొంత మంది వ్యక్తులు మార్కెట్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్నట్లుమాకు తెలియ వచ్చింది. కంపెనీ, తన విని యోగదార్లు, రీటెయిలర్స్, డీలర్స్ అందరూ దానినినమ్మవద్దని కోరుతూ, ఇకముందుకూడా నాణ్యమైన తాజా సరుకు నందిస్తూ వారి సేవ చేయగలమని హామీ ఇస్తున్నది.
ఎల్లోరా సిగరెట్లనే కాల్చండి
ఎస్. ఆర్. అమ్డియాల్
రీజినల్ సేల్స్ ఆఫీసర్
ది హింద్ టొబాకో & సిగరెట్ కం..

వికారి నామ సంవత్సరం
శుక్రవారం, సెప్టెంబర్ 4, 1959
భాద్రపద శుద్ధ పాడ్యమి
పాడ్యమి ఉ॥ 8-41
విదియ తె॥ 5-31
ఉత్తర రా॥ 2-5
వర్జ్యం ఉ॥ 9-39 మ॥ 11-13 కు.

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4050

శుక్రవారం, సెప్టెంబర్ 4, 1959

ఆశాజనకం

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూలు గత నెల 1వ తేదీన పాలం విమానాశ్రయంలో ఒకగంటసేపు చర్చలు జరిపిన అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటన ఆశాజనకంగా ఉన్నది.

పాకిస్తాన్‌లో మిలటరీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉభయ రాజ్యాల అధినేతలు కలుసుకొనటం ఇదే మొదటి సారి. వారి మొదటి సమాగమం ఏదో సందర్భవశాత్తు జరిగినట్టుగా కనిపించినప్పటికీ, ఉభయ దేశాల సంబంధాలలో పర్పడినట్టి ప్రతిష్టంభనను తొలగించుకొనటానికి అవకాశం కొరకు ఉభయ నాయకులు ఎదురు చూశారని, ఉభయ దేశాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనటానికి అది నాంది కాగల అవకాశం ఉన్నదని వారి సంయుక్త ప్రకటన సువ్యక్తం చేసినది. ఉభయ దేశాలు తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని ఉభయ నాయకులు అంగీకరించినట్టు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పాకిస్తాన్ అధ్యక్షుడు చర్చల అనంతరం విలేఖరులతో జరిపిన గోష్ఠిలో కూడా ఉభయదేశాలు సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకోవాలన్న ఆకాంక్షనే వ్యక్తం చేశారు. ఇందుకు తొలి చర్యగా పాకిస్తాన్ సరిహద్దులో కాల్పుల సంఘటనలను అంతమొందించటానికి ఉన్నత స్థాయి సమావేశం జరుగగలదని జనరల్ అయూబ్ ఖాన్ వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో కాల్వ నీటి తగాయిదాను స్నేహపూర్వకంగానే పరిష్కరించుకుంటున్నారు. ఇక మిగిలిన పెద్ద సమస్య కాశ్మీర్ ఒక్కటే. స్నేహ భావాన్ని, సుహృద్భావాన్ని, వాస్తవిక దృక్పథాన్ని ప్రదర్శించిన పక్షంలో శాంతియుతంగా పరిష్కరించుకోలేని వివాదం ఏదీ లేనేలేదు. అనుమానాలకు, అపోహలకు స్వస్తి చెప్పి, ఉభయ దేశాలు పరస్పర విశ్వాసంతోను, సద్భావంతోను, ఇచ్చి పుచ్చుకునే ధోరణితోను వ్యవహరించినట్లయితే, ఉభయ దేశాల సంబంధాలలో నూతనాధ్యాయం ప్రారంభం కాగలదు. ఇరుగు పొరుగు రాజ్యాలలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా హిందూ ఉభయ దేశాలు ఈ విధానాన్ని అనుసరించటం ఎంతైనా అభిలషణీయం. టిబెట్‌లోను, భారతదేశ ఉత్తర సరిహద్దులోను చైనా కమ్యూనిస్టులు సాగించిన దురాక్రమణ తేమి, ఆఫ్ఘనిస్తాన్‌లు జరించి జనరల్ అయూబ్ ఖాన్ వెల్లడించిన భయాందోళన కలిగించినవి. ఈ పరిస్థితులలో ఉభయ దేశాలు కలహాలు పెంచుకొనటం శ్రేయస్కరం కాదు. ఉభయ దేశాలమధ్య శాంతి, సామరస్యం ఏర్పడితే, ఆర్థికాభివృద్ధికి, సరిహద్దుల రక్షణకు ఎంతైనా దోహదం చేకూరగలదు. వివాదాలన్నీ అంత వెంటనే పరిష్కరింపబడటం అసాధ్యం అని అందరికీ తెలుసు. కాని వివాదాలు సత్సంబంధాలను చెడగొట్టేవిగా ఉండరాదు.

డాక్టర్ సుబ్బరాయన్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

కేంద్ర మంత్రి వర్గ సభ్యుడుగా డాక్టర్ సుబ్బరాయన్ నేడు రాష్ట్రపతి నిలయంలో ప్రమాణ స్వీకారం చేసారు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రధాన మంత్రి, ఇతర మంత్రులు ప్రమాణ స్వీకరణోత్సవానికి హాజరైనారు.

జోగిపేట విద్యార్థుల సమ్మె

జోగిపేట, సెప్టెంబర్ 2

జోగిపేట పాఠశాలలో గత నెల 1వ తేదీనుంచి పట్టభద్రులైన ఉపాధ్యాయులు తగినంత మంది లేనందుకు నిరసనగా పాఠశాల విద్యార్థులు నేటి నుంచి సమ్మె ప్రారంభించారు.

జోగిపేట పాఠశాలలో ఉన్నత తరగతుల విద్యార్థులకు బోధించటానికి ఇద్దరు పట్టభద్రులు మాత్రమే ఉన్నారు. పట్టభద్రుల కొరతగాక, డ్రాయింగ్ నేర్పటానికి కూడా ఉపాధ్యాయుడు లేడట. తమ సంఘంద్వారా అధికారులకు విజ్ఞాపనలు చేసుకొన్నప్పటికీ, ఏమీ ప్రయోజనం లేకపోయిందని విద్యార్థులు అంటున్నారు.

* * *

జోగిపేట తహసీల్ ఆఫీసులో జరుగుతున్న అక్రమాలకు నిరసనగా ప్రముఖ ప్రజాసేవకుడు మహమ్మద్ యిస్మాయిల్ మహాత్మాగాంధీ విగ్రహం ముందు ఆగస్టు 30వ తేదీనుంచి నిరాహారదీక్ష ప్రారంభించాడు. శ్రీ ఇస్మాయిల్ నిరశనవ్రతాన్ని విరమించేటట్టు చెయ్యవలసిందిగా స్థానిక ప్రముఖులు పెక్కుమంది జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రం పంపుకున్నారు.

స్కూళ్లను స్వాధీన పరుచుకొనే విధానం

టీచర్ మేనేజర్ల వ్యతిరేకత

గుంటూరు, సెప్టెంబర్ 2

ఆంధ్ర టీచర్ మేనేజర్ల ద్వితీయ మహాసభలు ఆగస్టు 31 వ తేదీన గుంటూరులో జరిగినవి. శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ బుద్ధిరాజు రామచంద్రరావుగారు రిటైర్డు ప్రిన్సిపాల్ సభలను ప్రారంభించారు.

సభా ప్రారంభకులు మాట్లాడుచూ పరిపాలన విధానములో వికేంద్రీకరణ చేయబడుచున్న ఈ రోజులలో పాఠశాలల పరిపాలన కేంద్రీకృతానికై ప్రభుత్వం తాపత్రయ పడడం ఉచితం కాజాలదని వివరించారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ స్కూళ్ళను ప్రభుత్వం జాతీయం చేసుకున్నట్లయితే విద్యా వ్యాప్తి జరుగగలదని, దేశాన్ని ఈ ప్రమాదం నుండి రక్షించాలంటే కేరళలో మాదిరిగా ఆంధ్రలో కూడా ఏ పద్మనాభన్ లాంటి వాళ్ళో ఉద్భవించ వలసియున్నదని అన్నారు.

తదుపరి ప్రారంభవిద్య ఎడిటర్ శ్రీ నోరి రామశర్మగారు అమూల్యమైన సలహాలను మేనేజర్లకు సూచించారు. ఈ దిగువ తీర్మానములు ఆమోదించబడినవి:

1. మన రాష్ట్రములోని ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళను నిర్బంధ విధానముపై ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుట కార్యక్రమమునకు యిక ముందు కూడా పూనుకోవలదని ప్రభుత్వమును కోరదమైనది.

2. ఆంధ్ర టీచర్ మేనేజర్ల సంఘమును త్వరలో రిజిస్టరు చేయించుటకు అవసరమగు కార్యదర్శులకు అధికార మియ్యబడినది.

3. ఎయిడెడ్ స్కూళ్ళ అభివృద్ధికై అవసరమగు డిప్యుటేషనులు నడుపుటకు సంఘ పాలక వర్గమునకు అధికార మివ్వడమైనది.

హైదరాబాద్, సెప్టెంబర్ 2

అలహాబాద్‌లో జరిగిన పోలీసు కాల్పులకు నిరసనగా స్థానిక విద్యాసంస్థలలోని విద్యార్థులంతా నేడు సమ్మె చేశారు. నగరం అంతా హర్తాళ్ కూడా జరుపబడినది.

ధరలుతగ్గుతున్నసమయంలో ఆందోళన దురదృష్టకరం

పశ్చిమ బెంగాల్ పరిస్థితిపై ఆహార మంత్రి శ్రీ పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి కేంద్రం ఈ నెల 50 వేల టన్నుల బియ్యాన్ని సప్లయి చేస్తున్నదనీ, దానితో పాటు మధ్యప్రదేశ్ నుంచి మరో 10 వేల టన్నుల ధాన్యాన్ని సంపాదించు కోవటానికికూడా అనుమతిస్తున్నదనీ ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో అన్నారు.

ఇదిగాక కేంద్ర నిల్వల నుంచి 70 లేక 80 వేల టన్నుల గోధుమలు కూడా ఈ నెల ఆ రాష్ట్రానికి పంపబడతాయని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో గత ఆగస్టు నెల నుంచి ధరలు తగ్గుతున్నాయి. కేంద్రం కూడా చేయ గలిగినంత సహాయం చేస్తుండటం వల్ల రాష్ట్ర ఆహార పరిస్థితి నెమ్మది నెమ్మదిగా బాగుపడుతున్నది. ప్రతిపక్షాల వారు ఇటువంటి పరిస్థితుల్లో ఆందోళన లేవనెత్తటం చాలా దురదృష్టకరమైన విషయం అనీ, దాని మూలకంగా మార్కెట్‌లో లేనిగడబిడుదుడుకులు ఏర్పడి పరిస్థితి తలక్రిందులు కావచ్చునని శ్రీ పాటిల్ అన్నారు.

పశ్చిమ బెంగాల్ పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తెస్తూ ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు సమాధానంగా శ్రీ పాటిల్ పై విషయాలను సభ్యులకి తెలియ జేశారు.

ఇంజన్, రెండు పెట్టెలు పట్టాలు తప్పిన సంఘటన

గోరఖ్‌పూర్, సెప్టెంబర్ 2

నైనిటాల్ ఎక్స్‌ప్రెస్ ఇంజను, రెండు బోగీలు ఈరోజు తెల్లవారుజామున 3:16 గంటలకు రైలు సెరమావు స్టేషన్‌నుంచి వెడుతుండగా పట్టాలు తప్పినట్టు ఈశాన్య రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ప్రకటించారు.

ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ఎలాటి గాయాలు తగులలేదు. ప్రమాద కారణాలపై దర్యాప్తులు జరుగుతున్నాయి.

విమాన ప్రయాణీకులలో "ప్రముఖులు"

జాబితాను తగ్గించే ప్రయత్నం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

వి. ఐ. పి. (ప్రముఖ వ్యక్తులు)ల జాబితాను సాధ్యమైనంతగా తగ్గించటానికి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ నిశ్చయించినది.

పౌర వైమానిక శాఖ ఉప మంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ నేడీ విషయాన్ని లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఇక ముందు వి. ఐ. పి ల జాబితాలో అంతర్జాతీయ అతిథులకు, రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రాష్ట్ర గవర్నర్లకు మట్టుకే స్థానం ఉంటుంది.

పొదుపు ఉద్యమ అభివృద్ధికి కృషి

జాతీయ సలహా సంఘం అవతరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని అభివృద్ధి పరచే విషయంలో భారత ప్రభుత్వానికి సలహా లివ్వటానికి గాను ఒక సమైక్య అనధికార సంస్థ నేడు అవతరించినది.

కేంద్ర సలహాసంఘం, మహిళల పొదుపు ఉద్యమం సలహాసంఘం రెండూ కలసి జాతీయ పొదుపు పథకాల కేంద్ర సలహా సంఘం అనే పేరుతో ఈ సంస్థ ఏర్పడినది.

చెరకు ధర

హైదరాబాద్, సెప్టెంబర్ 3

1959-60 లో చెరకు గాట్టుగల కాలంలో ఫ్యాక్టరీ గేటువద్దకాని, రోడ్డుచేరి కలుపబడిన మరొక కొనుగోలు కేంద్రంవద్దకాని అప్పచెప్పిన చెరకుకు వాక్యూంపాన్ ప్రోసెస్‌లో పంచదార పుట్టత్తిచేసే వ్యక్తి లేక అతని ఏజెంటు మణుగుకి రూ. 1.44 న. పైలేక క్వింటాల్‌కి రూ. 3.85 చొప్పునా, రైలు మార్గంచే కలుపబడిన కొనుగోలు కేంద్రంలో అప్పచెప్పిన చెరకుకు మణుగుకి రూ. 1.31 లేక క్వింటాల్‌కి రూ. 3.50 చొప్పునా చెల్లించాలని జూన్ 11వ తేదీనాటి ప్రకటనలో కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

అయితే కొనుగోలు కేంద్రంనుంచి ఫ్యాక్టరీగేటుకి స్వంతరవాణాలో చెరకును తీసుకువెళ్లిన ఉత్పత్తిదారుడు మైలుకి మణుగుకి 11/2 న.పై-క్వింటాల్‌కి 4 న. పై- మించకుండా పైకనిన ధరనుంచి రిబేటును మినహాయించుకోవచ్చు. అయితే యీ రిబేటు గరిష్టం మనుగుకి 19 నయాపైసలు, క్వింటాల్‌కి 51 నయాపైసలు మించకూడదు.

పై కారణం కాక తగినంత మంచి కారణం మరొకటి వున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం కాని, కేంద్రం ముందు అంగీకారంతో రాష్ట్ర ప్రభుత్వం కాని నిర్ణీతమైన చెరకుధరలో తగిన రిబేటును ఇవ్వవచ్చు.

చెరకును కట్టలుకట్టి ఆ కట్టలతో వేతూచితే అందులో కట్టుతాడు బరువు కూడా ఉంటుంది కాబట్టి అటువంటప్పుడు పైనచెప్పిన విధంగా పై రెండు ప్రభుత్వాలలోను ఏర్పడ నాతగిన రిబేటును ఇవ్వవచ్చు.

30, 50 పుల్లల నిప్పు పెట్టెలు

ఉత్పత్తి నిలుపుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

దశాంశ నాణాలను ప్రవేశపెట్టడం, వీటిలో తక్కువ మూల్యంగల నాణాలకు అత్యావశ్యకంగా కొరత ఏర్పడడం యీ వగైరా కారణాల వల్ల చిన్నరకం ఉత్పత్తిదార్లు అగ్గిపెట్టెలను విక్రయించడంలో చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చినందున, వారికి సుకరంగా ఉండేందుకు గాను, 30, 50 నిప్పు పుల్లల అగ్గిపెట్టెలను తయారు చేయడానికి 1959 మార్చిలో ఫ్యాక్టరీలకు అనుమతి యివ్వడం జరిగిందనీ, కాని పరిస్థితి యిటీవల మారినందువల్లా, రకరకాల సైజుల పుల్ల పెట్టెలు తయారవుతూ వుండడం వల్లనూ, భారత ప్రభుత్వం; 30, 50 నిప్పు పుల్లల అగ్గిపెట్టెల ఉత్పత్తికి నిరుడు మంజూరుచేసిన అనుమతిని 1959 అక్టోబరు 1 నుంచి ఉపసంహరించడానికి నిశ్చయించిందనీ, ఆర్థిక మంత్రిత్వశాఖ రెవెన్యూ విభాగం వారు నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

కొలంబో, సెప్టెంబర్ 2

సిలోన్ సమ్మెకు సానుభూతిగా కొలంబోలోని పోస్టల్, టెలిగ్రాఫ్ శాఖలలో పని తగ్గతి సిబ్బంది సమ్మె సంభవించటంవల్ల సంపాళంలో నేడు సర్వీసులన్నీ పూర్తిగా స్తంభించిపోయాయి.

భారత, చైనా సరిహద్దు సంఘటనలు

ఆసియాఫ్రికా సమైక్యతా సంఘంలో ఘర్షణ

కైరో, సెప్టెంబరు 3

ఆసియాఫ్రికా సమైక్యతా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యూసఫ్ సిబాయి (ఐక్య అరబ్ రిపబ్లిక్) ఇటీవల చైనా-భారత సరిహద్దు సంఘటనల గురించి కైరో పత్రికలలో చేసిన ప్రకటనను పురస్కరించుకొని శ్రీ సిబాయి, సంఘం సచివాలయంలోని వైస్ కార్యదర్శి శ్రీ చౌసిచి నిన్న ఇక్కడ ఘర్షణ పడ్డారు.

చైనా చర్య దురాక్రమణ క్రిందకు వస్తుందని, ఆ చర్యలు ఆసియాఫ్రికా సమైక్యతకు భంగకరమని శ్రీ సిబాయి చేసిన ప్రకటన పొరపాటైనదని, చైనా వైఖరిని తెలుసుకో కుండా చేయబడినదని శ్రీ చౌ కోపంతో విమర్శించారు.

అప్పుడు శ్రీ సిబాయి చైనా వైఖరి ఏమిటో వివరించాలని చౌను కోరగా ఆయన తమకు ఇంకా సమాచారం అందలేదని అన్నారు.

వరుసగా రెండేళ్లు సాగుచేయని భూములు

పాకిస్తాన్‌లో ఆర్డినెన్స్

లాహోర్, సెప్టెంబర్ 2

వరుసగా రెండేళ్ళపాటు సాగుచేయకుండా వదిలేసిన భూములను ఆహార ధాన్యాలు, తదితర పంటలను సాగుచేసే నిమిత్తం స్వాధీనం చేసుకోటానికి ప్రభుత్వానికి అనుమతినిస్తూ పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం నేడొక ఆర్డినెన్స్ జారీ చేసినది.

ఈ ఆర్డినెన్స్‌ప్రకారం ఇప్పుడు సాగులో లేని భూములను రెండేళ్ళ పాటుగా సాగుచేయటానికి భూస్వాములకి అవకాశం కల్పించబడినది. ఇకనుంచి వరుసగా రెండేళ్ళపాటు సాగుచేయకుండా వదిలివేయబడిన భూములను కలెక్టర్ స్వాధీనపరుచుకుంటారు. ఇలా స్వాధీనపరచుకున్న భూములను 20 సంవత్సరాలకు మించని గడువుకు కౌలుకు తీసుకొన్నట్టుగా పరిగణించటం జరుగుతుంది. ఈ భూములను కలెక్టర్ అర్హులైనవారికి కౌలుకు ఇస్తారు.

పఠాన్‌కోటలో పాకిస్తానీయుని అరెస్టు

పఠాన్‌కోట, సెప్టెంబర్ 2

స్థానిక రైల్వే స్టేషన్ బయట అనుమానాస్పదంగా పచార్లు చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు నేడు అరెస్టుచేశారు. ఆయన పాకిస్తానీయుడని తెలుస్తున్నది.

ఆయనతో శాస్త్రీపనివారి పనిముట్లు లభించినవి. ప్రశ్న అడగటానికిగాను ఆయనను పోలీస్ కేంద్రానికి తీసుకు వెళ్ళారు.

జనరల్ డిగాల్‌తో ఐసెన్‌హోవర్ చర్చలు

పారిస్, సెప్టెంబర్ 2

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఈరోజు ఇక్కడ ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్‌ను కలుసుకొని ఆల్జీరియా పరిస్థితి, నాటో కూటమి గురించి సంభాషణలు జరిపారు.

ఎలైసీ భవనం చర్చలు చాలా ప్రోత్సాహకరంగా ప్రారంభమైనాయని అధ్యక్షుని పత్రికా కార్యదర్శి శ్రీ జేమ్స్ హాగర్టీ అన్నారు.

సుమారు ఐదులక్షలమంది జనం ఐసెన్‌హోవర్‌కు ఘనస్వాగతమిచ్చారు.

ఐసెన్‌హోవర్, డిగాల్ సుమారు గంటసేపు సంభాషణలు జరిపారు. తర్వాత మధ్యాహ్నం మరో గంటసేపు సంభాషణలు జరిపారు.

లావోస్‌లో తిరిగి దాడులు

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబర్ 2

లావోస్‌లో తిరిగి కమ్యూనిస్టులు దాడులు ప్రారంభించినట్టు వార్తలు వచ్చాయని, పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నదని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించినది.

ఈ దాడిలో ఫిరంగులు ఉపయోగించబడినట్టు సూచనలు కానవస్తున్నాయని విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లిండన్ వైట్ అన్నారు. "ఇదే నిజమైతే ఆ దాడులలో బహుశా వియత్‌మిన్ వారు పాల్గొని ఉండటం సంభవం" అని ఆయన అన్నారు.

మహబూబ్‌నగరం, ఆగస్టు 31

మహబూబ్‌నగరం జిల్లాలోని కరివెన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గత నెల 28 వ తేదీన సమావేశమై, అస్సాం గవర్నర్ ఫజల్ అలీ మరణం పట్ల సంతాపాన్ని ప్రకటించారు.

యుద్ధ శిక్షణ పాఠశాల

(1వ పేజీ తరువాయి)

చేస్తుంది" అని మీనన్ అన్నారు.

వివిధ సైనిక శాఖల మధ్య, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య మరింత అధిక సహకారానికి తోడ్పడే ఈ స్కూలులో నౌకాశాఖ కూడా త్వరలోనే చేరగలదని శ్రీ మీనన్ ఆశాభావాన్ని ప్రకటించారు.

సైనికదళాల మధ్య, పౌర పరిపాలనా యంత్రాంగం మధ్య ఐకమత్యం లేని దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యం కాజాలదని శ్రీ మీనన్ అన్నారు.

దేశ సరిహద్దుల రక్షణ వారందరి ఉమ్మడి బాధ్యత, ప్రత్యేకించి అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించటానికి భారత దేశం కృషి చేస్తున్న తరుణంలో ఈ బాధ్యత మరింత పెరుగుతున్నది అని ఆయన అన్నారు.

రక్షణ దళాల విధులు త్రివిధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఒకటి సరిహద్దుల రక్షణ, రెండవది పౌర పరిపాలనా వ్యవస్థకు తోడ్పడటం, మూడవది అంతర్జాతీయ ఒడంబడికలను అమలు పరచటంలో సహాయ పడటం. పౌర పరిపాలన వ్యవస్థకు సహాయం చేయటమని అన్నామంటే రక్షణ దళాలు రెండవ పోలీసు దళంగా మారాలని అభిప్రాయం కాదని, దైవికంగా ఏర్పడే ఉపద్రవాల సమయంలో అత్యవసర చర్యలలో తోడ్పడమని అర్థమని ఆయన స్పష్టీకరించారు.

అంతర్జాతీయ ఒడంబడికలను అమలు పరచటంలో రక్షణ దళాలు తమ సైనిక శక్తిని పదర్శించటం లేదని, ఘర్షణలను నివారించగల పరిస్థితులను కాపాడటానికి శాంతి ప్రయోజనాల కోసం గాంధేయ దళాలుగా వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు.

రక్షణదళాలన్నీ ఒకే వ్యవస్థగా దేశానికి సేవచేస్తూ వచ్చాయని, ఆ సహకార భావాన్ని మరింత దృఢపరచటానికి ఈ స్కూలు తోడ్పడగలదని సేనాధిపతి జనరల్ తిమ్మయ్య అన్నారు.

ఉప వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ సర్దా ఈ స్కూలు భూ, వైమానిక దళాలకు తక్కువ ఖర్చుతో, సమర్థవంతంగా శిక్షణ నివ్వటానికి ఉపయోగపడుతుందని అన్నారు.

శ్రీ మీనన్ ఈరోజు ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడికివచ్చారు. హకీంపేట విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పినవారిలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కూడా ఉన్నారు.

గవర్నర్ శ్రీ సచార్ తమ ప్రసంగంలో ఎప్పటికప్పుడు కొత్త పరికరాలు కనిపెట్టబడుతూ పాతవన్నీ పనికిరాకుండా పోతున్న ఈ ఆధునిక విజ్ఞాన యుగంలో మన సాయుధ దళాలు సామర్థ్యం విషయంలో అత్యున్నత స్థాయినందుకో వలసిన అవసరం ఎంతైనా కలదని అన్నారు.

ఇలా అన్నంత ఘనాత్రాన సామర్థ్యం విషయంలో నున రక్షణ దళాలు వెనుకబడి ఉన్నాయని అనుకోరాదని ఆయన అన్నారు. గత ప్రపంచ యుద్ధాలలోను, ఇటీవల కాశ్మీర్‌లోను మన సైనికులు విశేష ప్రతిభను ప్రదర్శించారని ఆయన అన్నారు. మన రక్షణ దళాల ధైర్య సాహసాలు, దేశభక్తి చూచి మన దేశీయులు గర్వించటంలో తప్పేమీ లేదని ఆయన అన్నారు.

ఇప్పుడు మనం ఒక క్లిష్టమైన దశలో ఉన్నామని, మన రక్షణ దళాలు చాలా ఉన్నత శ్రేణికి చెందినవే అయినప్పటికీ వాటిని మరింత అభివృద్ధి పరచటానికి అవకాశాలు లేకపోలేదని ఆయన అన్నారు.

ఆరంభంలో ఎయిర్ కమోడోర్ కె. ఎల్. సోంధి అతిథులను ఆహ్వానించారు.

దేశంలో ఇదేమొదటిది

రక్షణశాఖమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ సెప్టెంబర్ 8వ తేదీ గురువారం నాడు సికింద్రాబాదులో భూ, వైమానిక యుద్ధ పాఠశాలకు లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవం జరపడంతో, దేశంలో సమన్వితమైన రక్షణ వ్యవస్థను నెలకొల్పడానికి జరుగనున్న కృషి మరొక అడుగు ముందుకు సాగినట్లు అవుతుంది.

సైన్యం, వైమానికదళం సంయుక్తంగా అన్యోన్య సహకారంతో చర్చలు సాగించడం అవసరమనే విషయం చాలాకాలం క్రిందటే గుర్తించబడింది. కాని ఈ ఆలోచన కార్యరూపం ధరించి ఏడాదిమాత్రమే అయింది. ఈ యుద్ధశాస్త్ర రంగంలో ప్రత్యేక శిక్షణయివ్వడానికి నిరుడు ఒక పాఠశాలను ఏర్పరిచారు. గడచిన 12 నెలలలో యీ సంస్థ సిద్ధాంత ఆచరణ విభాగాలకు సంబంధించిన పాఠ్య ప్రణాళికలను తయారు చేయడంలోను, సైనిక వైమానిక దళాలనుంచి నిపుణులైన అధ్యాపకులను సేకరించడంలోను నిమగ్నమై ఉంది. మన సాయుధ సైన్యాల శిక్షణ సంస్థల పరంపరలో మణిపూస అనదగిన ఈ ప్రత్యేక పాఠశాలకు సికింద్రాబాదులో ఇటీవలనే ఒకభవనంఏర్పాటు చేయబడింది. వైమానిక దళాల శిక్షణ సంస్థలు, ఇతర సాయుధ సైన్యాల శిక్షణ సంస్థలు గ్రేటర్ హైదరాబాదులో ఉన్నాయి గనుక ఇప్పుడు ఈ పాఠశాలను ఇక్కడ ఏర్పాటుచేయడం చాలా సముచితంగా ఉంది. ఆధునికయుద్ధాలలో సైన్యాలూ, వైమానిక దళాలూ అన్యోన్య సహకరించుకుంటూ పనిచేస్తాయేగాని దేనిదోవ దానిదిగా ఉండదు. ఈనాడు ఏ దేశానికి చెందిన వైమానిక దళం అయినా, భూసైన్యాలకు పక్కాసుగా ఉంటూ యుద్ధం జయప్రదం అవడానికి తోడ్పడడమే తన ప్రధాన కర్తవ్యంగా పెట్టుకుని పనిచేస్తుంది. ఇందుకోసం సైన్యం వైమానికదళం కూడా భూ వైమానిక యుద్ధాన్ని కలిసికట్టుగా నిర్వహించవలసి ఉంటుంది. యుద్ధరంగంలో జయం కలగాలంటే, ఉభయ శాఖలబలాలు శాంతికాలంలోఇటువంటి సంయుక్త సంగ్రామాన్ని సాగించడంలో కట్టుదిట్టమైన శిక్షణపొంది ఉండాలి. సైనిక వైమానిక దళాల అధిపతులు భూ, వైమానికి యుద్ధచర్యలకు ప్లాన్లు వేసి, వాటిని ఏ ప్రకారం నిర్వహించాలో క్షుణ్ణంగా తెలిసినవారై ఉండాలి. యుద్ధంలో ఏశాఖ ఎంతవరకు ఎలా తోడ్పడగలదో తెలిసినవారై ఉండాలి. అప్పుడే యుద్ధం వచ్చినప్పుడు ఆయా సన్నివేశాలలో వారు సరిగా వ్యవహరింప గల్గుతారు. సైనిక వైమానిక యుద్ధాన్ని సంయుక్తంగా సాగించడం ఎలాగో సిద్ధాంత రీత్యా ఆచరణ రీత్యా సైనిక వైమానిక దళాల ఆఫీసర్లకు బోధించడానికే యీ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో 3 విభాగాలున్నాయి. భూసైన్యాలకు వైమానికి దళాలు వత్తాసు యివ్వడం, రవాణా ఏర్పాట్లకు భంగంకలగకుండా చూడడం, వ్యోమరక్షణ ఇవి సంయుక్త యుద్ధ కార్యక్రమాలపాలు లోని ముఖ్యాంశాలు. ఈ మూడింటిలోను శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలో మూడు ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేశారు. అధ్యాపకుల్ని సైనిక వైమానిక దళాలు రెండింటి నుంచి సేకరించారు. పాఠశాల కమాండెంటు ఏర్ కమోడోర్ కె. ఎల్. సోంధీ అండోవర్‌లోని ఆర్ ఎఫ్ స్టాఫ్ కాలేజీలోను, టాటిమోర్‌లోని జాయింటు సర్వీసెస్ స్టాఫ్ కాలేజీలోనుపట్టభద్రులు ఆయన లోగడ ఏర్‌ఫోర్స్ అకాడెమికి ఆధిపత్యం వహించి ఉన్నారు. వెల్లింగ్టన్‌లోని రక్షణ దళాల సిబ్బంది కళాశాలలోని వైమానిక శాఖలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఉన్నారు. సైన్యంలోనిఒక కల్నల్ పాఠశాలకు డెప్యూటీ కమాండెంటుగా పనిచేస్తున్నారు.

పాఠశాల సిబ్బంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడమేగాక, భూవైమానిక యుద్ధశాస్త్ర ప్రగతిని సమీక్షిస్తూ, ఇతర శిక్షణ సంస్థలతోను, భూవైమానికదళాలతోను, సన్నిహితమైన అనుబంధం ఏర్పాటు చేసుకుంటారు. భారత దేశంలో అవలంబించడానికి అనువైన కొత్త యుద్ధ పద్ధతులు, విధానాలను పాఠశాల అధికారులు పరిశీలించి వాటిని ప్రవేశపెట్టవలసిందిగా సిఫార్సు చేస్తారు.

విదేశాలలో ఉన్న ఇటువంటి ఇతర సంస్థల నమూనాలతో నేయా పాఠశాలను ఏర్పాటుచేసినా ఇక్కడ జాతీయావసరాలకు అనుగుణంగానే శిక్షణ యివ్వబడుతుంది. ఈ పాఠశాలలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారి సంఖ్య పెరిగినకొద్దీ, వైమానిక సైనిక దళాల మధ్య ఇతోధిక సహకార సామరస్యాలు ఏర్పడగలవనడంలో సందేహం లేదు.

ప్రధానితో దలైలామా చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

దలైలామా నిన్న సాయంకాల ప్రధాని నెహ్రూను కలుసుకొని 3 నిమిషాల సేపు సంభాషణ జరిపారు.

దలైలామా ప్రధానితో ఏవిషయాలపై సంభాషణలు జరిపారనే సంగతి గురించి అధికారికంగా ఏమీ తెలియలేదు. ఆవిషయాన్ని గూర్చి దలైలామా బృందం సభ్యులను ప్రశ్నించగా వారు చెప్పటానికి నిరాకరించారు.

టిబెట్ సమస్యను ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తాలని భారత ప్రభుత్వాన్ని కోరటానికి వచ్చిన దలైలామా ఒకటో రెండు రోజులలో తమ "రాయబారం" ఫలితాలపై ప్రకటన చేయగలరని తెలుస్తున్నది.

ప్రధానిని కలుసుకొన్న వెంటనే దలైలామా రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్‌ను కలిసి సంభాషణలు జరిపారు. శ్రీ మీనన్ సమితిలో భారతప్రతినిధివర్గానికి నాయకుడుగా సెప్టెంబర్ 7 వ తేదీనాడు న్యూయార్కు వెడుతున్న సంగతి పాఠకులకు విదితమే.

అంతకు ముందు దలైలామా రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌తో అర గంటసేపు గడిపారు.

ఢిల్లీకి వచ్చిన తర్వాత దలైలామా చేసిన మొదటిపని రాజఘాట్‌కు వెళ్లి మహాత్మాగాంధీ సమాధి వద్ద శ్రద్ధాంజల

వర్కర్ టీచర్ల శిక్షణ కోర్సు

హైదరాబాద్, సెప్టెంబర్ 2

ప్రాంతీయ అడ్మినిస్ట్రేటివ్ వర్కర్స్ సెంటర్‌లో నిర్వహింప బడుతున్న వర్కర్ టీచర్ల శిక్షణ కోర్సు తరగతులలో చేరటానికి ఆఖరు తేదీ సెప్టెంబర్ 7అని, సెప్టెంబర్ 9 కాదని స్పష్టీకరించారు.

డా ప లె ను
శాలువలసుమ్మడానికిపార్ట్-టైమ్ ఏజంట్లుకావలెను. వివరాలకు, ఉచిత శాంపిల్సుకు వేరే వ్రాయండి.
Girson Knitting Works, Ludhiana- (102)

అమ్మవానికి ఇల్లు

దిల్‌కుషా లో దర్యాగూడ అవతల బషీర్ బాగ్‌లో ఒక పక్కా ఇల్లు అమ్మవానికి గలదు. ఈ ఇంటికి ఇనుప మూలాలు అమర్చబడినవి. లైట్లు ఫ్లష్ మొదలైన సౌకర్యాలన్నీ ఉన్నవి. వివరాలకు: ఆరీఫ్ ఉద్దీన్ దరీక్‌పుర దర్యాగూలోపల దక్షిణాయా మసీదుప్రక్క, 22-3-246 ఇల్లు, హైదరాబాద్.

వేలం అమ్మకం

హనుమాన్ చౌకీలో, హనుమాన్ వ్యాయామ శాల సమీపంలో కందాస్వామి మార్కెట్ సిమెంటు రోడ్డుపై 141/4-3 నంబరుకు కలిగిన ఒక ఇల్లు ఎజెక్షన్‌తో సెప్టెంబరు 6 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వేలం చేయబడును.

హాఫిజ్ అండ్ కో
ఆక్షనర్స్, మచిలీకమాన్

గుంటూరుజిల్లాలో అగ్నిప్రమాదం
రెండేళ్ల బాలిక దుర్మరణం

హైద్రాబాద్, సెప్టెంబర్ 3

గుంటూరుజిల్లా కంకరగుంట గ్రామంలో సెప్టెంబర్ ఒకటవ తేదీనాడు అగ్నిప్రమాదం సంభవించి రెండేళ్ల ఒక బాలిక మరణించటం, రెండువేల రూపాయల ఆస్తి నష్టమవటం జరిగినట్టు నిన్న ఇక్కడికి సమాచారం అందినది.

కాసింబీఅనే ఆమె గుడిసెకు మొదట నిప్పంటుకొన్నదట. త్వరలోనే ప్రక్కనే మరి రెండు గుడిసెలకు మంటలు వ్యాపించాయి. మూడవ గుడిసెలో ఆ రెండేళ్ల బాలిక నిద్రపోతున్నదట. సహాయం వెళ్లగలిగేలోగానే ఆమె శరీరమంతా కాలి ప్రాణాలు వదిలినది. తర్వాత అగ్నిమాపక దళంవచ్చి మంటలను చల్లార్చినది.

— —

విశాఖపట్టణంలో 'డ్రైడాక్' నిర్మాణం
తృతీయ ప్రణాళికలో అమలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

విశాఖపట్టణంలో 'డ్రైడాక్' ను నిర్మించే పథకం తృతీయ ప్రణాళికలో చేర్చబడుతుందనటంలో తనకి ఎంత మాత్రం సందేహం లేదని నౌకా వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు లోక్‌సభలో అన్నారు.

హిందుస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ పాలుపరి రిపోర్టులపై (1957-58) చర్చ సందర్భంలో శ్రీ రాజ్‌బహదూర్ పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

జాతీయం చేసిన పుస్తకాల వెల

హైదరాబాద్, సెప్టెంబర్ 2

రాష్ట్రంలో పాఠ్యపుస్తకాల జాతీయకరణ విధానాన్ని క్రమఘట్టాలలో అమలుపరచే కార్యక్రమం క్రింద ప్రభుత్వం 1958-59 లో 5వ తరగతి తెలుగు వాచకాలు 3 రకాలని (మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాల నిమిత్తం) 1959-60లో రాష్ట్రమంతటికి మొదటి తరగతి తెలుగువాచకాన్ని అచ్చువేయించింది.

జాతీయం చేయబడిన పై వాచకాలను టి. బి. సి. నిబంధన 32 క్రింద విద్యాశాఖ డైరెక్టరు ఆయా తరగతులకు నిర్ణయించారని ప్రభుత్వం నేడు ప్రకటించినది. అవి అయనకీ, నియమితులైన ఆమోదించబడిన ఏజెంట్ల వద్ద లభిస్తాయి.

నిర్ణీతమైన జాతీయం చేయబడిన పుస్తకాలను కొన్ని పాఠశాలలు వాడటం లేదన్న విషయం డైరెక్టరు దృష్టికి వచ్చింది. టి. బి. సి. నిబంధన 31 ప్రకారం అట్టి పాఠశాలలకు ప్రభుత్వ పరిగణన వుండదని, విద్యాశాఖ గ్రాంట్లు లభించవని, ఈ విషయాన్ని ఆ పాఠశాలల నిర్వాహకులు గమనించాలని ప్రభుత్వం నేడొక ప్రకటనలో హెచ్చరించినది.

జాతీయం చేయబడిన పుస్తకాలను అధికారం పొందని వ్యాపారులు హెచ్చు ధరలకు అమ్ముతున్న విషయం కూడా డైరెక్టరు దృష్టికి కొనిరాబడింది. అమ్మకం పన్నుకాక 5 వ తరగతి పుస్తకానికి 60 నయా పైసల కంటె ఎక్కువ చెల్లించవద్దనీ, జాతీయం చేయబడిన వాటిని కాక ఇతర పుస్తకాలను కొనవద్దనీ ప్రజలకు చెప్పడమవుతున్నది

అడవిలో ఆడదాని హత్య

("ఆంధ్ర జనత" విలేఖరి)

గద్వాల, సెప్టెంబర్ 2

గద్వాల తాలూకాలోని మల్లెందొడ్డి గ్రామ సమీపంలో గత నెల 28వ తేదీనాడు పుల్లమ్మఅనే ఆడమనిషి హత్యగావింపబడినది. ఆమె నాడు యిరుక్యాల బైలుస్టేషన్ నుండి వెళ్లుచుండగా మల్లెందొడ్డి గ్రామ పరిధిలోని అడవిలో బాకులతో చంపబడినది. ఈమె వంటి నగలు దోచుకుని శవాన్ని పొదలలోపూడ్చి హంతకులు పరారైనారు. పోలీసుల అన్వేషణలో యింతవరకు నూకంకుంట గోరన్న అనువాడు అరెస్టు కావింపబడినాడు. కొన్ని దొంగిలించబడిన నగలు యితనివద్ద చిక్కినవి.

గతనెల 20వ తేదీనాడు కర్నూలులో స్వగృహంలోవుండగా కర్నూలుసాయుధ రిజర్వు పోలీసు జవాను శాయన్న అనువానిని గద్వాల పోలీసులు అరెస్టు చేసినారు. ఆగస్టు 22వ తేదీనాడు కర్నూలులో టి. కె. సుబ్రహ్మణ్యం అనువాడునూ అరెస్టు కావింపబడినాడు. పోలీసు యస్. ఐ. భాదిత్ గారు మా విలేఖరితో పై విషయాలు వివరిస్తూ తాము పట్టుకొన్న యీ ఖూనీకాసే కాక మరి రెండు గొప్పకేసుల్లోనూ నేరస్థులు చిక్కడమేకాక వస్తువులునూ చాలా వరకు చిక్కినవన్నారు. ఈ అన్ని కేసులునూ వనపర్తి డి. యస్. పి. శ్రీ యస్. వేదాంతంగారి స్వంత అజమాయిషీ క్రింద అన్వేషణ తీవ్రంగా జరుగుచున్నది. ఇప్పటివరకు కాళ్ల కడియాలు, చేయిదండ నగలు చిక్కినవి. ఇంకా వడ్డాణమూ కొన్ని బంగారు నగలూ చిక్కవలసి వున్నవి.

ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున అయిజలో నారాయణ అనునతని ఇంటి గవాక్షములు పగులగొట్టబడి దాదాపు 1228 రూపాయల పెండ్లి బంగారు నగలు దొంగతనం జరిగినది. ఈ సందర్భంలో స్థానిక పోలీసుల పరిశోధనలో సవారన్న, నర్సప్ప, నర్సింహం అనువారలు అరెస్టు కావింపబడినారు. సవారన్న నుండి దాదాపు 1000 రూపాయల కిమ్మత్తు నగలు చిక్కినవి. ఇంకా తీవ్రంగా పరిశోధన జరుగుతున్నది.

గత నెల 20వ తేదీ నాడు యిచ్చట హాస్పిటల్‌లో ప్రసవించిన బోయ నర్సమ్మ అనునామె ఆశిశువును సమీప ఖుంటలి బావిలో కుతికె పిసికి పారవేశినదని పోలీసులు అంటున్నారు. ఆమెను భర్త తదలిపెట్టినాడని, అక్రమ సంతానమైన కారణంగా భయపడి శిశువునుచంపి బావిలో పారవేసినట్లు తేలినదని, ఆమె అరెస్టు గావించబడినదని గద్వాల పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు గారు మా విలేఖరితో ఒక యింటర్వ్యూలో అన్నారు.

* * *

ఈ సంపన్నులు గద్వాల తాలూకాలోని వివిధ మతాల కాంగ్రెస్ కమిటీల యెన్నికలలో శ్రీ పాగా పుల్లారెడ్డిగారి వర్గం వారందరూ పాల్గొనకుండా నిరసించినారు. యలుకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులను మా విలేఖరి విచారించగా తమకు సభ్యుల లిస్టులు అందుబాటులో లేకుండా చేయబడినవనీ, యీ ప్రత్యక్ష పక్షపాత శక్తుల ఆక్రమణలో కాంగ్రెస్ పడిందనీ పుల్లారెడ్డిగారి వర్గీయులందరూ బాయ్‌కాట్ చేశారన్నారు.

— —

గ్రంథాలయ సంఘ కార్య నిర్వహణ సమితి సమావేశం

మచిలీపట్నం, సెప్టెంబర్ 2

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్య నిర్వహణ సమితి సమావేశం ఆగస్టు 28వ తేదీన సంఘోపాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యఅధ్యక్షతన జరిగినది.

ప్రసిద్ధ పత్రికాధిపతులు శ్రీ కస్తూరి శ్రీనివాసన్, ప్రముఖ దేశ సేవకులు శ్రీ రెబ్బాప్రగడ మద్దేవ శర్మ మృతిపట్ల సంతాపం వెలిబుచ్చిన మీదట కార్యదర్శి శ్రీ పారూరి నాగభూషణం 1959 మార్చి 8వ తేదీనుండి సంఘం నిర్వహించిన కార్యక్రమాన్ని నివేదించారు.

ఆంధ్రప్రదేశ్ గజెట్‌లో ప్రకటించబడిన ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల బిల్లును పరిశీలించే నిమిత్తం రాబోవు శాసన సభా సమావేశానికి పూర్వం హైదరాబాదులో గోష్ఠినేర్పాటు చేయుటకు నిర్ణయిస్తూ దీనికి కావలసిన ఏర్పాట్లు చేయటానికి దిగువ సభ్యులతో ఉపసంఘం నియమించడమైనది:

అధ్యక్షు, కార్యదర్శులు శ్రీ శ్రీ ధరావామన్ నాయక్, శ్రీ యం. పి. అనంతబుచ్చన్న, శ్రీ ఆర్. యస్. శాస్త్రి, శ్రీ కే. హెచ్. రెంటిగిరి, శ్రీ కోదాటి నారాయణరావు (సమావేశకర్త.)

1959 నవంబరులో 'గర్గోటి' లో జరుగనున్న 10 వ భారత వయోజన విద్యా గోష్ఠి, 16 వ అఖిల భారత వయోజన విద్యా మహాసభలకు శ్రీయుతులు అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం లను ప్రతినిధులుగా ఎన్నుకొన్నారు.

సంఘ పాలక వర్గం, సర్వసభ్య సభల సమావేశాలను అక్టోబర్ 4 వ తేదీన పటమట లంకలో జరుపటానికి నిర్ణయిస్తూ, సంఘ నిర్వహణకు ఉప నిబంధనలను సిద్ధముచేసి పాలక వర్గానికి నివేదించుటకై కార్యదర్శిని కోరడమైనది.

సంఘాన్ని క్రొత్తగా రిజిస్టరు చేయుట లేదా సంఘం పేరుతో పాటు ఉద్దేశములను కాలానుగుణ్యంగా మార్చుట మొదలగు విషయమై అవసరమైన వారితో సంప్రదించి నిర్ణయాన్ని నివేదించుటకై శ్రీయుతులు పాతూరి నాగభూషణం, కోదాటి నారాయణరావు కోశాధికారి నారు.

ఆంధ్రప్రదేశ్ గాంధీ సాహిత్య నిధి తన స్థాయీసంఘం శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు అధ్యక్షత సమావేశమై కార్యదర్శి తయారుచేసిన ఆంధ్ర ప్రదేశ్ గాంధీ సాహిత్య కేంద్ర గ్రంథాలయ నిబంధనలను ఆమోదించారు.

ఆదిలాబాద్‌లో ప్రదర్శనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 2

ఆదిలాబాద్‌లో సెప్టెంబర్ ఒకటవ తేదీనాడు స్థానిక కమ్యూనిస్టు పార్టీవారు కలెక్టర్ కార్యాలయం ముందు భారీయెత్తున ప్రదర్శనలు జరిపినట్టు హైదరాబాద్‌కు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. ప్రదర్శకులలో శ్రీలు, రిక్షావాలాలు కూడా ఉన్నారట. నల్ల బెండాలతో ప్రదర్శనలు జరిపారట. ఆహార ధరల్లు పెరుగుదలపట్ల నిరసనగా ఈ ప్రదర్శన జరిగినదట. కలెక్టర్ అంతరంగిక కార్యదర్శి ప్రదర్శకులతో ముచ్చటించారట. సాయంకాలం బహిరంగసభ జరిగినదట.

రామప్ప చెరువులో నీటిమట్టం తగ్గుదల

హైదరాబాద్, సెప్టెంబరు 2

ఆగస్టు 31వ తేదీ సాయంకాలం 6 గంటల్ల భువనగిరి రామప్పచెరువులో నీటిమట్టం ధాని డిజైన్ ప్రకారం గరిష్ఠ ప్రమాణాన్ని అందుకొన్నట్టు గురువారం రాత్రి హైదరాబాద్‌కు అందినసమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆగస్టు 30, 31 తేదీలలో చెరువు ప్రాంతంలో వర్షాలు పడలేదు. నీటిమట్టం చెరువులో రోజుకు రెండు అంగుళాల వంతున తగ్గుతున్నట్టు తెలుస్తున్నది. ఆనకట్ట, తూములు యథాతథంగా ఉన్నాయి. మరో రెండున్నర అడుగులనీరు తగ్గినట్టయితే ఇక ప్రమాదం పూర్తిగా తప్పిందని అనుకోవచ్చు.

గరిష్ఠ ప్రమాణానికి మించిఉన్న నీరును తొలగించటానికి ఉత్తరువు వెడల్లు చేసే కార్యక్రమం త్వరితగతిని సాగుతున్నది. వరకాలపై పునుంచి ఘనపురం మీదుగా రాకపోకలుఇప్పుడు తిరిగి ప్రారంభ మైనాయి.

— —

లెక్చరర్ తొలగింపుకు నిరసనగా విద్యార్థి నిరాహార దీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 3

అమలాపురం కాలేజీలో పి. వి. అవధానిఅనే ఒక లెక్చరర్‌ను ఉద్యోగంలో నుంచి తొలగించినందుకు నిరసనగా గరిమెళ్ల జానకిరామ సోమయాజులు అనే వి. ఎ. సీనియర్ తరగతి విద్యార్థి గత ఆగస్టు 31వ తేదీనాడు కళాశాలముందు నిరాహారదీక్ష ప్రారంభించినట్లు ఇక్కడి కంటిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

జాతీయం చేసిన పుస్తకాలను వాడని పాఠశాలలు
గ్రాంట్లు లభించవని ప్రభుత్వం హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబర్ 2

రాష్ట్రంలో పాఠ్యపుస్తకాల జాతీయకరణ విధానాన్ని క్రమ ఘట్టాలలో అమలుపరచే కార్యక్రమం క్రింద ప్రభుత్వం 1958-59 లో 5 వ తరగతి తెలుగు వాచకాలు 3 రకాలని (మూడు విశ్వవిద్యాలయాల ప్రాంతాల నిమిత్తం) 1959-60 లో రాష్ట్రమంతటికి మొదటి తరగతి తెలుగు వాచకాన్ని అచ్చువేయించింది.

— —

"ప్రతి ఇంటికి ఒక ప్రణాళిక"

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4

"ప్రతి ఇంటికి ఒక ప్రణాళిక" అనే కార్యక్రమం ఎలా అమలు పరచబడుతున్నది స్వయంగా చూచితెలుసుకునే నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి రంగారెడ్డిగూడెం గ్రామానికి వెళ్ళారు. గ్రామ ప్రజలను కలుసుకొని కలెక్టర్ అన్ని రంగాలలోను అభివృద్ధిని సాధించవలసిన ఆవశ్యకతను ఉద్బోధించారు.

ఆంధ్ర జనత

శనివారం, సెప్టెంబర్ 5, 1959

హైదరాబాద్ [ఏ]

40.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టూ. 8.) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తి రంజని (విజయవాడనుండి 8లే) 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడ వలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 బాలానందం 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, సినీగీతి (గ్రా.8) 1-00 వనితావాణి (విజయవాడనుండి 8లే) 1-30 పి. రామకృష్ణశర్మ (స్టూ.8) 1-50 తెలుగులో వార్తలు 2-00 వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బొమ్మరిల్లు- పిల్లల కార్యక్రమము (విజయవాడనుండి 8లే) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 ఉర్దూ కావ్యపఠనము 7-30 పెద్దలు అనుభవించే శిక్షలు: అధ్యక్షపదవి అలంకరించడం, ప్రసంగం (విజయవాడనుండి 8లే) 7-40 హిందీకే ముసల్మాన్ కవీ: కబీర్ సాహెబ్ 7-50 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-00 న్యాయవాది కె. భీమశంకరం: ప్రసంగం 8-15 ఎల్. రాయన్న: క్లారినెట్ 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతం (గ్రా.8) 8-45 ఆశాలతా కులకర్ణి: సుగమ్ సంగీత్ (స్టూ.8) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి 8లే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 2-10 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె వయొలిన్: నిలయవిద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము ఫిల్మ్ గీతం (గ్రా.8) 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 7-40 లలిత్ సంగీత్ (స్టూ.8) 7-50 హైదరాబాద్ ఎ వలె 9-15 కే. శే. నరసింహారావ్ 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, వాద్య సంగీతము 6-40 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయమూరి లక్ష్మి 7-45 సంగీతం శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి 8లే) 1-00 వనితావాణి 1-30 బడే గులామ్ అలీఖాన్ (గ్రా. 8) 1-50 తెలుగులో వార్తలు 2-00 లలిత సంగీతం (స్టూ.8) 2-20 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 పెద్దలు అనుభవించే శిక్షలు: అధ్యక్షపదవిఅలంకరించడం, ప్రసంగము: భాకరాజు నరసింహారావు 7-40 ఫిల్మ్ సంగీతం (గ్రా.8.) 8-00 విజయమూరి లక్ష్మి 8-30 రేడియో వార్తావాహిని 8-40 సుగమ్ సంగీత్ (గ్రా.8) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 కీ. శే. నరసింహారావ్ (హైదరాబాద్ నుండి 8లే) 9-30 అఖిల భారత సుగీత కార్యక్రమము(ఢిల్లీనుండి 8లే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

— —

భారత దేశంలో బ్రిటన్ ప్రైవేటు పెట్టుబడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1

ఇండియాలో బ్రిటన్ పెట్టిన ప్రైవేటు పెట్టుబడి 1948 జూన్ 30న రూ. 206 కోట్లు, 1953 డిసెంబరు 31న రూ. 337.7 కోట్లు, 1955 డిసెంబరు 31న రూ. 390.7 కోట్లు, 1956 డిసెంబరు 31న రూ. 406.4 కోట్లు, 1957 డిసెంబరు 31న రూ. 412.7 కోట్లు ఉందని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ లోక్ సభలో ఆగస్టు 31వ తేదీన శ్రీ డి. సి. శర్మ ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

భాక్రాడామ్‌కు తిరిగి మరమ్మతులు
కోట్ల రూపాయలు వ్యయం కాగలవనటం అబద్ధమని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

ఇటీవల సంభవించిన ప్రమాదం కారణంగా, భాక్రాడామ్‌కు చేయవలసిన మరమ్మతులకు ఎట్టి పరిస్థితిలోను కోట్ల రూపాయలు ఖర్చవటమనేది జరగదని పార్లమెంటులో నేడు హామీ ఇవ్వబడింది.

కేంద్ర ఇరిగేషన్ పవర్ మంత్రి శ్రీ హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం లోక్ సభలో ఒక ప్రకటన చేస్తూ హోయిస్టు ఛేంబర్ మరమ్మతులకు 50 లక్షలు ఖర్చవుతాయని తాము ఇదివరకే చెప్పామని, ఆ సంఖ్యను ఇప్పుడు మార్చవలసిన అవసరమేదీ తమకు కన్పించటం లేదని అన్నారు. (మొన్నటి ప్రమాదం వల్లసంభవించిన నష్టం ఎనిమిదికోట్లవరకు ఉంటుందని కొన్ని పత్రికలు వ్రాసినవి.)

అయితే కుడిటన్నెల్ కాలువను మూసివేయటానికి అయ్యే ఖర్చు అంచనాను కొంచెం హెచ్చించవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కాలువను వచ్చే అక్టోబర్ నెలలో శాశ్వతంగా మూసివేసేవారు. హోయిస్టు ఛేంబర్‌కు సంభవించిన ప్రమాదం దృష్ట్యా దీని మూసివేతకు ఇప్పుడు కొత్తపద్ధతి అనుసరించవలసి ఉంటుంది గనుక ఖర్చు పెరిగిపోతున్నది. ఇందునిమిత్తం అదనంగా ఎంత మొత్తం ఖర్చవుతుందనే విషయం నిక్కచ్చిగా ఇప్పుడే చెప్పటం సాధ్యం కాదు. కాని ఎట్టి పరిస్థితులలోను ఇది కోట్ల వరకు వెళ్ళదు అని ఆయన అన్నారు.

ముఖ్య ఆనకట్టకు ఎంత మాత్రం నష్టం సంభవించలేదని మంత్రి పునరుద్ఘాటించారు. అంతేకాకుండా సూరు వద్ద నిర్మాణ కార్యక్రమంలో మార్పేమీ ఉండదని కూడా అన్నారు అయితే పవర్ హౌస్ పని ప్రారంభించటానికి కొంత ఆలస్యం కావచ్చునని అన్నారు.

రాజ్యసభలో ఉపమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ ఇలాటి ప్రకటనే చేశారు.

ఇప్పుడు ఫ్లూ వ్యాపింపజాలదు....
జీవనజ్యోతి
ఔషధాన్ని ఎల్లప్పుడు మీవద్ద ఉంచుకోండి
తలనొప్పి, దగ్గు, జలుబు, ఇన్‌ఫ్లుఎంజా, శారీరక నొప్పులను క్షణంలో నివారించును. ప్రతిచోట దొరుకును
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: గుప్త బ్రదర్స్
బేగంబజార్, హైదరాబాద్
హెడ్ ఆఫీస్: శివ్‌చంద్ రాయ్ మోహన్‌లాల్ & కో
(Jamsheed) జ్యూయలర్స్, గుల్జార్ హౌస్

పసిపిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
జమ్మీవారి "లివర్ క్యూర్"
ప్రతి నెల కార్యక్రమం
మా ఖాతాదార్ల సౌకర్యార్థం మా డాక్టరు ఈ క్రింది స్థానములలో ప్రతినెల సక్రమంగా నిర్ణీతమైన తారీఖులలోను, సమయాలలోను సలహా లిచ్చుటకు సిద్ధంగా ఉంటారు:

స్థలం	తేదీ	సమయం నుంచి-వరకు	అడ్రసు
ఖరగ్‌పూర్	4	ఉ. 9-11 మ. 3-5	యువై మెడికల్ స్టోర్స్, కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ ఎస్. ఎన్. ఇ. 155 రైల్వే మార్కెట్
నెల్లూరు	6	ఉ. 9-11	అజంతా హోటల్, ట్రంక్ రోడ్
సికింద్రాబాద్	8	ఉ. 9-12	తాజ్‌మహల్ హోటల్, సరోజినీదేవీరోడ్
హైదరాబాద్	9	ఉ. 9-12	న్యూ తాజ్‌మహల్ హోటల్ (లాడ్జింగ్ సెక్షన్), పాన్ ఇండియా కాఫీహౌస్, రెసిడెన్సీ రోడ్
తెనాలి	12	ఉ. 9-11	కన్యకా పరమేశ్వరీ సత్రం
గుంటూరు	14	ఉ. 9-11	మెడికల్ స్టోర్స్ కొత్తపేట
జమ్‌షెడ్‌పూర్	15	ఉ. 9-11 4-6	సిటీ కెమిస్ట్స్. సాక్షి
మచిలీపట్నం	16	ఉ. 9-11	ఆనందఫార్మసీ, కెమిస్ట్స్, మెయిన్ రోడ్
రాజమండ్రి	19	ఉ. 9-11	ఈశ్వరదాస్ & కో, జండు కంపెనీ ఏజంట్లు 3/101, ఇన్నీస్ పేట
భీమవరం	20	ఉ. 9-11	ప్రసాద్ సన్స్ & కో. కెమిస్ట్స్

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
బ్రాంచ్‌లు: 17/283, హిందీ వీధి, గాంధీనగర్, బస్టాండ్ హోమ్‌పేట పి. డి, విజయవాడ-2, * ఓరుగంటి వారి వీధి, విజయనగరం. * 132/1, మహాత్మాగాంధీరోడ్, కలకత్తా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-చిట్ టెండరు ప్రకటన

దిగువ పనికై ప. వ. శా. రిజిస్టర్డు కంట్రాక్టర్లు, ప్రసిద్ధమయిన ఫర్మ్‌ల నుంచి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

వరుస సంఖ్య	పనిపేరు	ఉజ్జగా కంట్రాక్టు సొమ్ము	కంట్రాక్టు స్వభావం	బయానా సొమ్ము	పూర్తిచేయవలసిన కాలం	టెండరు కాగితాలు ఖరీదు.
1.	హైద్రాబాదు పూర్వ రెసిడెన్సీఆవరణ వైద్య కళాశాల మొగ పిల్లల వసతి గృహ నిర్మాణం	1,26,000	పిస్‌వర్క్ కె 2	3150	6 నెలలు	రూ. 7.14

1. టెండర్లు 30-9-59 న మధ్యాహ్నం 3-30 గం. వరకూ తీసుకొనబడతాయి.
2. టెండర్లు దిగువ సంతకం చేసిన వారిచే 30-9-59 న మధ్యాహ్నం 4 గం. లకు విప్పబడతాయి.
3. రేట్ల షెడ్యూలు వగైరాలతో కూడిన టెండర్ ఫారాలు పైన పేర్కొన్న ఖరీదుకి 17-9-59 నుంచి 28-9-59 వరకూ కార్యాలయం పనిచేసే రోజులలో ఆఫీసు వేళలలో అమ్మబడతాయి.
4. పని ఒప్పందం బాండుపై సంతకం చేసిన ఆరు నెలల లోపల పూర్తి కావాలి.
5. రాబడి పన్ను చెల్లింపు సర్టిఫికెట్లను చూపిన కంట్రాక్టరులే యీ పనికి టెండర్లు యివ్వడానికి అర్హులు.
6. పని ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారం జరుపబడాలి.

సం. టి. వీర్నాథ్ రాయ్
ప. వ. శాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరు, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్-దక్కన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన పనికి నమోదైనట్టి ప. వ. శాఖ కంట్రాక్టర్లనుంచి, ప్రసిద్ధ సంస్థలనుంచి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జగా	కంట్రాక్టు స్వభావం	బయానా ధనం	పని పూర్తి కావలసిన గడువు	టెండరు పత్రాల ఖరీదు
1.	నీలోఫర్ అనుపత్రివద్ద కేస్మెంట్ గట్టంపైన బాల్ట్ ఫేషంట్ క్లారు నిర్మాణం (మొదటి అంతస్తు మాత్రం)	రూ. 132000	పిస్ వర్కు. (కె. 2)	రూ. 3125	6 నెలలు	రూ.న.పై. 7.14

1. టెండర్లు 28-9-59 తేదీ సా. 3-30 గంటలవరకు స్వీకరింపబడతాయి.
2. టెండర్లను యీ క్రింద సంతకంచేసినవారు 28-9-59 తేదీ సా. 4 గంటలకు తెరుస్తారు.
3. రేట్ల పట్టిక, స్పెసిఫికేషనులు మొదలగువాటితో సహా టెండరు ఫారాలు 7-9-59 తేదీ నుంచి 18-9-59 తేదీ వరకు కార్యాలయం పనిచేసే రోజులలో ఆఫీసువేళలలో పైన తెలుపబడిన ఖరీదుకు విక్రయింపబడతాయి.
4. ఒప్పందపు బాండుపై సంతకంచేసిన తేదీలగాయతు ఆరు నెలల లోపుగా పని పూర్తిచేయబడవలెను.
5. తమ ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లు పొందిన కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు.
6. పని ఎం. డి. ఎస్. ఎస్. కు అనుసరించి జరుగవలెను.

(సం.) టి. వీర్నాథ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, హెడ్ క్వార్టర్స్ సర్కిల్, హైదరాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం-చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్ద నుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగా గల మెకన్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరవబడును టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

| వ. నెం. | పనుల పేర్లు | కంట్రాక్టు పద్ధతి | బయానా ధనము మొత్

మాక్ మోహన్ రేఖ సరిహద్దు రేఖ

నెహ్రూ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2

చైనా, భారత దేశాలమధ్య మాక్ మోహన్ రేఖ కచ్చితమైన, గుర్తించబడిన సరిహద్దు రేఖ అని, దానిని ఎంత మాత్రం అతిక్రమించినా అది దురాక్రమణగా పరిగణింపబడుతుందని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటు సభ్యుల విశేష సమావేశాల సమావేశంలో పునరుద్ఘాటించినట్లు తెలుస్తున్నది.

ఆ ప్రాంతం అంతా సర్వేచేసి, చార్టులో చేర్చటం జరిగియుండక పోవచ్చును. అయినప్పటికీ మాక్ మోహన్ రేఖ సరిహద్దులను స్పష్టంగా నిర్ణయిస్తున్నదని ఆయన అన్నారు. చైనా ప్రధాని భారత దేశాన్ని సందర్శించటానికి వచ్చినప్పుడు ఆయనతో తాము జరిపిన చర్చల సందర్భంలో ఆయనకూడా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నట్టు తమకు చెప్పారని ప్రధాని వెల్లడించారు. మాక్ మోహన్ రేఖ బర్మా చైనాలమధ్య సరిహద్దుగా గుర్తించబడినప్పుడు భారత, చైనా దేశాలకు కూడా అదే పద్ధతిని విస్తరించటం సహేతుకమైనదే. అయితే అక్కడక్కడ చిన్నప్రాంతాలను సర్దుబాటు చేసుకోటానికి అవకాశం లేదని తాము అనటం లేదని ఆయన అన్నారు.

నేఫా ప్రాంతంలో సరిహద్దుల అతిక్రమణకు, లడక్‌లో వాటికి భేదమున్నదని ప్రధాని మరోసారి వివరించారు.

నుమారు 20 నిమిషాలపాటు సాగిన ఈ సమావేశం అధునాతన సభ్యుడు మన దేశంలో దలైలామా ఉనికి, ఆయన కార్యకలాపాలు చైనాకు ప్రతిఘటనకి కారణమా అని ప్రశ్నించగా ప్రధాని అతిగా కనిపిస్తున్నదని సమాధానమిచ్చారు.

కృష్ణా బ్యారేజ్ కి ఆఖరి కవాటం

విజయవాడ, సెప్టెంబర్ 2.

కృష్ణా బ్యారేజ్ ఆఖరిగేటు నిర్మాణం పూర్తి అయినది. రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు గారు నిన్న సాయంత్రం ఇక్కడ సీతానగరమ్ పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్‌లో గేటుకు ఆఖరి సీల్ బిగించారు.

కృష్ణా బ్యారేజ్ అన్నది రోడ్డు, రెగ్యులేటర్ కలిసిన ప్రాజెక్టు. ఇందులో రోడ్డు నిర్మాణం ఇంతకుముందే పూర్తి అయినది. ఉక్కు గేట్లు, పట్టర్లను వర్క్‌షాప్‌లో నిర్మిస్తున్నారు. మొత్తం 70 గేట్లలో ఆఖరిగేటు నిర్మాణం నిన్న పూర్తి అయినది.

రాష్ట్ర మంత్రి దానికి వెంకటకృష్ణ అయ్యర్ గేటుఅని పేరు పెట్టారు. దాన్ని 'డిజైన్ చేసిన ఇంజనీరు ఆయనే'.

కృష్ణా బ్యారేజ్ నిర్మాణానికి మొత్తం ఖర్చు 2.8 కోట్ల రూపాయలు.

తరచింతలు

కొత్తూరు సీతయ్య గుత్త దుకాణం

గురువారం, 3-9-1959

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్, ఆం. ప్ర.	
సన్న బియ్యము	68-8-0 77-0-0
దొడ్డు బియ్యము	61-8-0 68-0-0
అక్కులు ,,	64-6-0 66-0-0
19 నెం. బి॥	64-4-0 65-2-0
గొట్టె బియ్యము	56-0-0 57-0-0
తల్లి జొన్నలు	44-4-0 47-0-0
చట్టి ,,	39-0-0 40-0-0
పసుపు	85-0-0 90-0-0
పెసలు	49-4-0 —
మినుములు	50-4-0 52-8-0
శనగలు	41-0-0 42-12-0
ఉలవలు	33-0-0 34-0-0
జెల్లము	60-0-0 72-0-0
మిర్చి	265-0-0 320-0-0
నింతకుండు	120-0-0 170-0-0
ఉల్లిగడ్డ	18-0-0 23-12-0
గోధుమలు	84-4-0 88-0-0
ఎర్ర గోధుమలు	65-8-0 71-0-0
కుసుమలు	48-0-0 52-0-0
నువ్వులు	100-0-0 108-0-0
ఇలాతిపలుకు చి॥	57-8-0 60-0-0
ఇలాతిపలుకు పె॥	95-0-0 97-0-0
ఆముదాలు	61-0-0 —
పత్తిగింజలు	36-0-0 42-0-0
నూనె	17-4-0 —
కందిపప్పు పె॥	88-0-0 91-8-0
కందిపప్పు చి॥	76-0-0 82-0-0
మినప పప్పు	70-0-0 76-0-0
పెసర పప్పు	76-0-0 85-0-0
శనగ పప్పు	48-0-0 54-0-0
సిరిశనగ పప్పు	59-0-0 75-0-0
లంకపప్పు	60-0-0 62-0-0
ధనియాలు	129-6-0 135-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

ఫోన్: నెం. 5260

తేజాపు బంగారం	122-50
కిసాన్ మార్క్ బి॥	123-00
వెండి తు॥ 100 కి	203-50
వెండి తు॥ 1 కి	2-05
నవరసు	80-00

పబ్లిక్ వర్క్స్ శాఖ పనులలో జాప్యం నివారణ

ఇంజనీర్ల సమావేశంలో చర్చలు

రాజమండ్రి, సెప్టెంబర్ 3

పబ్లిక్ వర్క్స్ శాఖ చీఫ్ ఇంజనీర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్లు గత ఆదివారంనాడు భవళేశ్వరంలో సమావేశమై ఉక్కుకొరత, భూమిసేకరణలో చిక్కులు వల్ల ఆలస్యమైన పనులను పూర్తిచేసే విషయమై చర్చలు జరిపారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యకలాపాల సమన్వయీకరణ, పబ్లిక్ వర్క్స్ ఇతర శాఖల మధ్య వ్యవహారాల సమన్వయం విషయాలను పరిశీలించటానికిగాను ఇంజనీర్లు ప్రస్తుతం రెండవ సారిగా సమావేశం జరిపారు.

మొదటి సమావేశం గత సంవత్సరం ఏప్రిల్ నెలలో నిజాం సాగర్‌లో జరిగినది. పనులు త్వరిత గతిని జరగటానికి గాను పి. డబ్ల్యు. డి. కోడ్‌లో కొన్ని మార్పులు చేసి, వ్యవహారణ తతంగాన్ని కొంతవరకు తగ్గించాలని సమావేశం నిశ్చయించినది.

చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు మంజూరు అధికారాలను పెంచాలని సమావేశంలో నిశ్చయించారు.

ప్రణాళిక లక్ష్యాలను సాధించటం అవసరమని సమావేశంలోపబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ నరసింగరావు అన్నారు.

కలకత్తాలో అల్లర్లు

(1వ పేజీ తరువాయి)

హింద్ మజ్‌దూర్ సభ, ఐ.ఎన్.టి.యు.సి. కార్మికులు సమ్మెలో పాల్గొనలేదు. జామ నిరోధక సంఘంతో ప్రజాసోషలిస్టు పార్టీకి సంబంధం లేదు.

వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ శాఖల్లోను, హాస్పటల్స్‌లోను పనిచేసే కార్మికులకు సమ్మెలో పాల్గొనకుండా అవకాశం ఇవ్వబడింది.

రైలుపట్టాలపై ప్రదర్శకుల తిష్ట

నీల్డా, పశారా స్టేషన్‌లమధ్య వచ్చిపోయే ప్రయాణీకులు ఎగువ స్టేషన్‌ల నుంచి వారు చాలా మంది వేరే ప్రయాణ సౌకర్యాలు లేక నేటి ఉదయం స్టేషన్‌లోనే ఉండిపోయారు.

డమ్‌డమ్ విమానాశ్రయం నుంచి వచ్చిపోయే విమాన సర్వీసులు కొంతవరకు నిలిచిపోయాయి. కలకత్తానుంచి ఇతర స్టేషన్‌లకు వెళ్లే ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ డకోటా సర్వీసులన్నీ (ఎనిమిది) నేడు రద్దు చేయబడ్డాయి.

విమాన సర్వీసులు రద్దు

రాకపోకలు స్తంభించిన ఫలితంగా విమానాశ్రయంలో నేటిఉదయం ఒక్క ప్రయాణీకుడుకూడా లేడని కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు సి. టి. ఐ. విలేఖరితో అన్నాడు.

హౌరా, ఖరగ్‌పూర్ స్టేషన్‌ల మధ్య ప్రదర్శకులు కొన్ని చోట్ల పట్టాలపై తిష్ట వేసుకొని కూర్చున్నారట. దాని మూలంగా ప్యాసింజర్ రైలెయిన్‌లు మరి మార్గాన్ ప్రారంభమైన తర్వాత హౌరా తీసుకోలేకపోయాయని ఆగ్నేయ రైల్వే శాఖకు సంబంధించిన పౌర సంబంధాల అధికారి వెల్లడించారు. హౌరా నుంచి మూడు మూడు రైలెయిన్లు మట్టుకు వచ్చాయి. హౌరా ఖరగ్‌పూర్ స్టేషన్‌లమధ్య రైలెయిన్ రాకపోకలన్నీ దాదాపు స్తంభించినట్లే. స్థానిక రైలెయిన్‌లు కొన్ని రద్దుచేయబడ్డాయి.

బొంబాయి, కలకత్తా మెయిలు విజయవాడ, మద్రాస్‌నుంచి రావలసిన ఎక్స్‌ప్రెస్ రైలెయిన్‌లు ఖరగ్‌పూర్ వద్దనే నిలిచిపోయాయి.

ప్రదర్శకులు రైలు పట్టాలమీద కూర్చున్న కారణంగా నీల్డానుంచి నేటి ఉదయం ఒక్క రైలెయిన్ కూడా ముందుకు కదలలేదు.

ఉదయం హౌరా చేరుకోవలసిన మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైలెయిన్‌లన్నీ బడ్జబాన్, బండేల్ స్టేషన్‌లవద్ద నిలిచిపోయాయి. తుఫాన్ ఎక్స్‌ప్రెస్ కూడా నేటి ఉదయం హౌరా నుంచి కదలలేక పోయినది.

ప్రతినిధి వర్గానికి మీనన్ నాయకత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

ఐక్యరాజ్యసమితి భారత ప్రతినిధి వర్గం నాయకుడుగా రక్షణ మంత్రి శ్రీ వి. కె. మీనన్‌ను పంపటానికి జరిగిన ఏర్పాట్లను మార్చి వలసిన పరిస్థితి ఉద్భవించలేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు. లోక్‌సభలో ఆచార్య జె. బి. కృపలాని ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఇక సరిహద్దు రక్షణ ఏర్పాట్లగురించి దేశప్రజలు సమర్థులైన వారు వాటి గురించి శ్రద్ధవహిస్తున్నారని శ్రీ నెహ్రూ అన్నారు. సరిహద్దు రక్షణకు తగిన ఏర్పాట్లు జరిగాయి. దానిని గురించి ఆందోళన పడవలసిన అవసరం లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

దురాక్రమణ జరపలేదట

చైనా విదేశాంగ మంత్రి ప్రకటన

పెకింగ్, సెప్టెంబర్ 2

చైనా ఇతర దేశాలపై దురాక్రమణ సాగిస్తున్నదన్న వార్తలను చైనా విదేశాంగ మంత్రి చెన్-యీ నేడు ఖండించారు. ఇతర దేశాలవారు ఎవరైనా దురాక్రమణ సాగిస్తే చైనా ఎట్టి పరిస్థితుల్లో సహించదని ఆయన హెచ్చరించారు కూడా.

ఉత్తర వియత్‌నామ్ జాతీయ దినోత్సవం సందర్భంగా పెకింగ్‌లోని ఉత్తర వియత్‌నామ్ కార్యాలయంవారు ఏర్పాటు చేసిన విందులో సాగించిన ప్రసంగంలో చైనా విదేశాంగ మంత్రి పైవిధంగా అన్నారు. చెన్-యీ తన ప్రసంగంలో భారతదేశాన్ని పేరుపెట్టి ఎక్కడా పేర్కొనలేదు. అయినప్పటికీ ఇటీవల ఇండియా, చైనా సరిహద్దుల్లో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొనే ఆయన ఆ విధంగా ప్రకటించారని రాజకీయ పరిశీలకులు అన్నారు.

చైనా విదేశాంగ మంత్రి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"అంతర్జాతీయ వ్యవహారాలలో దేశాల మధ్య వివాదాలని శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలన్నదే మా అభిమతం. సాంఘిక వ్యవస్థలు వేరైనప్పటికీ అన్ని దేశాల మధ్య శాంతియుత సహజీవనం నెలకొనాలని మా కోరిక."

"పుకార్లుగాని, లేనిపోని అసత్యారోపణలు గాని ఈ విధానం నుంచి మమ్మల్ని వేరు చేయలేవు" లావోస్‌లో అమెరికా అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టి చైనా, ఉత్తర వియత్‌నామ్ దేశాల భద్రతకు ముప్పు తీసుకువస్తుందని ఆరోపిస్తున్న సందర్భంలో చైనా విదేశాంగ మంత్రి "దురాక్రమణ" అనే పదాన్ని ఉపయోగించారు.

శ్రీ చెన్-యీ ఇంకా ఇలా అన్నారు:

"లావోస్‌ను పూర్తిగా తన సైనిక కూటమిలోకిలాక్కోవటానికి అమెరికా యత్నిస్తున్నది. అందుకోసమే అక్కడికి ఆయుధాలనీ, తన సైనిక సిబ్బందినీ పంపిస్తున్నది. చైనా-ఉత్తరవియత్‌నామ్ సరిహద్దులలోకి స్పెషల్ ఏజంట్లను పంపటానికిగాను అమెరికా తన సైనిక స్థావరాలను, కేంద్రాలను విస్తృతం చేస్తున్నది."

అమెరికా సాగిస్తున్న ఈ చర్యలు చైనా, ఉత్తర వియత్‌నామ్ దేశాల భద్రతకు ముప్పు తీసుకువస్తున్నాయని శ్రీ చెన్-యీ పదే పదే అన్నారు. అమెరికాచర్యలవల్ల ఇండోచైనా, ఆగ్నేయ ఆసియా ప్రాంతాలలో శాంతి విఘ్నమౌతున్నదని కూడా ఆయన అన్నారు.

'సహజీవనం అవసర మనటం దగా మాట కాదు'

సోవియట్ ప్రధాని ప్రకటన

న్యూయార్క్, సెప్టెంబర్ 2

ప్రాథమిక కూటాలమధ్య సహజీవనం అవసరమనటం దగాచేయటం కాని, మోసగించి వలలో వేసుకోవటం కాకిదని, సర్వనాశనానికి దారితీసే యుద్ధానికి అడొక్కటే ప్రత్యామ్నాయ మార్గమని రష్యా ప్రధాని నికితా క్రుశ్చేవ్ నేడిక్కడ ప్రచురింపబడిన ఒక వ్యాసంలో ప్రకటించారు.

7000 పదాలతో కూడుకొన్న ఆ వ్యాసం "ఫారెన్ అఫెయిర్స్" అనే ప్రముఖ త్రైమాసిక పత్రికలో ప్రచురింపబడింది. శ్రీ క్రుశ్చేవ్ సెప్టెంబర్ 15వ తేదీ నుంచి అమెరికా పర్యటనకు వెళ్లనున్నారన్న సంగతి పాఠకులకు విదితమే. శ్రీ క్రుశ్చేవ్ వ్రాసిన వ్యాసం పశ్చిమ దేశాలలో ప్రచురింపబడటం ఇదే తొలిసారి.

దానిలో శ్రీ క్రుశ్చేవ్ ఇలా అన్నారు: "చిట్టచివరికి ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజానికి విజయం లభిస్తుంది. పెట్టుబడిదారీ విధానానికి, సోషలిజానికి మధ్య జరిగే పోరాటంలో మేం గెలుస్తామని అన్నాం కాబట్టే పెట్టుబడిదారు దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో మేం జోక్యం కలుగజేసుకొంటామని అర్థం కాదు.

"కమ్యూనిజం విజయం పొంది తీరుతుందని మేము విశ్వసించటానికి మరో కారణముంది. సాంఘిక వ్యవస్థలో వచ్చే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో గమనించి మేం ఆ మాట అంటున్నాం. ఒక సమయంలో పెట్టుబడిదారీ విధానం ఫ్యూడలిజంకన్న అభ్యుదయకరమైనదిగా భావించబడింది. ఫలితంగా దాని స్థానాన్ని ఆక్రమించింది. అదే విధంగా కమ్యూనిజం-అధికతరంగా అభివృద్ధికరమైనది. న్యాయసమ్మతమైనది-పెట్టుబడిదారీ విధానం స్థానాన్ని ఆక్రమించటం అనివార్యం."

తాజావార్తలు

లండన్, సెప్టెంబర్ 3

ఇటీవల భారత భూభాగంలో అక్రమంగా చొచ్చుకువచ్చిన చైనీస్ చర్యను బ్రిటిష్ ప్రభుత్వం ఖండిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ వ్యాఖ్యానించారు.

* * *

కలకత్తా, సెప్టెంబర్ 3

రాష్ట్రంలోని విద్రోహకఉద్యమాన్ని సమర్థిస్తున్న కారణంగా ప్రతిపక్షాలకు, విద్రోహులకు ఏదో సంబంధం ఉన్నట్టు విశ్వసించ వలసివస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ రాయ్ నేడు ఇక్కడ అన్నారు.

* * *

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

కాంగ్రెస్ కార్యవర్గం ఈ నెల 5, 6 తేదీలలో సమావేశాలు జరిపినప్పుడు, కలకత్తాలో అల్లర్లు, బెంగాల్‌లో ఆహార పరిస్థితి గురించి చర్చించవచ్చునని అనుకుంటున్నారు.

* * *

త్రివేంద్రం, సెప్టెంబర్ 3

కేరళ లో జరపవలసిన ఎన్నికలకు సంబంధించిన విషయాలను గురించి నేడు కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో చర్చలు జరిపారు.

* * *

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

దలైలామా నేడు ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను కలుసుకొని ఆయనతో అరగంటసేపు సంభాషణ జరిపారు.

దలైలామా మధ్యాహ్నం ప్రధాని నెహ్రూతో భోజనం చేసారు. ప్రధాని గృహంలో ఆయన కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొన్నారు. కృపలానీ దంపతులు కూడా దలైలామాను కలుసుకొన్నారు.

భారత ప్రధానితో చర్చల ప్రగతి

ఉన్నతాధికార సమావేశంలో అయూబ్ ఖాన్ వివరణ

ఢాకా, సెప్టెంబర్ 2

ప్రధాని నెహ్రూతో ఢిల్లీలో తాము నిన్న జరిపిన చర్చలను పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ నేడిక్కడ ఉన్నత శ్రేణి అధికారుల సమావేశంలో వివరించినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు, తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌ల గవర్నర్లు, తూర్పు పాకిస్తాన్ సైనిక పరిపాలనాధికారి మేజర్ జనరల్ ఉమ్రావూఖాన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

జనరల్ అయూబ్ అధ్యక్షతలో జరిగిన ఈ సమావేశం జాతీయ ప్రాముఖ్యం గల ఇతర అనేక అంశాలను పరిశీలించినట్టు తెలుస్తున్నది.

లడఖ్‌లో చైనీస్ అక్రమ ప్రవేశం

శ్రీనగర్, సెప్టెంబర్ 3

లడఖ్‌లోని అక్సైచిన్, చాంగ్‌థాంగ్, హోలె ప్రాంతాలలో చైనీస్ సైనికులు చొచ్చుకొని వచ్చినట్టు లడఖ్ ముఖ్యపట్టణమైనలే నుంచి జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వానికి వార్తలు వచ్చాయి.

టిబెట్‌లోని రుడాక్, గార్టాక్ పట్టణాలను చైనీస్ తమ స్థావరాలు చేసుకొన్నట్టు వార్తలు వచ్చాయి.

చాంగ్‌థాంగ్ ప్రాంతం లే పట్టణానికి తూర్పుదిశగా ఉన్నది. అక్కడ చైనీస్ ఒక విమానాశ్రయాన్ని నిర్మించినట్టు తెలుస్తున్నది.

భారత ప్రాంతం నుంచి పర్వతాలు వెళ్ళే మార్గంలో ఉన్న రుడాక్‌లోనూ, గార్టాక్‌లోనూ చైనీస్ స్థావరాలు నిర్మించారు.

లడఖ్‌లోని భారతీయ ప్రాంతం సమీపం వరకు రుడాక్‌నుంచి చైనీస్ రోడ్డు మార్గాలను నిర్మించారు.

లే పట్టణానికి ఉత్తరంగా అక్సైచిన్ ప్రాంతంలో కొంత భాగాన్ని చైనా సంచేసుకొనినికియాంగ్-టిబెట్ రహదారి నిర్మాణానికి చైనీస్ ప్రయత్నిస్తున్నారు.

కరీంనగరం కళాశాల

కరీంనగరం, సెప్టెంబర్ 2

ఈ నెల ఒకటవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న కరీంనగరం కళాశాల ప్రిన్సిపాల్‌గా "కవి సామ్రాట్" శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారిని నియమించారు.

విశ్వనాథ వారిని ప్రిన్సిపాల్‌గా నియమించాలని కళాశాల కమిటీవారు ఆగస్టు 30 వ తేదీన నిర్ణయించి, అయనను టెలిగ్రామ్ ద్వారా పిలిపించారు. శ్రీ విశ్వనాథ వారు నేడు కాలేజీలో ప్రవేశించి ప్రిన్సిపాల్ పదవిని స్వీకరించారు. విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కూడా నేడే కాలేజీని స్వాధీనపరుచుకొన్నారు.

విజయవంతమైన 10 వ సంయుక్త వారం!

ప్రకాశ్ వారి

గాంధారి గర్వభంగం

(తెలుగు)

నిర్మాత: యర్రా అప్పారావు

సంగీతం: పామర్తి పాటలు: శ్రీ శ్రీ

నేటినుంచి: కమల్ హైదరాబాద్

జి. ఆర్. టాకీస్ హనుమకొండ — మోహన్ నిజామాబాద్

Nima) ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30 — ప్రార్థ రిలీజ్ —

నేడే బ్రహ్మాండమైన విడుదల

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

సెప్టెంబర్ 4 వ తేదీ నుంచి 13 వ తేదీ వరకు ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30.

మార్కండేయ వరంగల్ — రమేష్ నిజామాబాద్

నేడు మధ్యాహ్నం 3-15 కు ప్రారంభం

జంట నగరాల ప్రేక్షకులను ఉర్రూతలూగించిన చిత్రం

శివాజీ ప్రొడక్షన్స్‌వారి

అమర్ దీప్

దేవానంద్, వైజయంతిమాల, పద్మిని, రాగిణి, జానీవాకర్, టానీవాకర్

దర్శకత్వం: టి. ప్రకాశరావు సంగీతం: రామచంద్ర

అజంతా-సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) -జగత్ పిక్చర్స్ రిలీజ్-

విజయవంతమైన 8 వ సంయుక్త వారం!

దుష్టసంహారమునకై భువినవతరించిన శ్రీ మహావిష్ణుని లీలలు నేడే చూచి తరించండి.

రాజ్యం పిక్చర్స్ కృష్ణలీలలు

రంగారావు, రేలంగి, గుమ్మడి, లక్ష్మీరాజ్యం, సంధ్య, సూర్యకాంతం, రీటా, బేబీ ఉమ.

ప్యాలెస్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — రామా వరంగల్

(Trupix) ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30 -నవయుగ రిలీజ్

నేడు మధ్యాహ్నం 3-30కు బ్రహ్మాండమైన విడుదల!

సాహస కృత్యాలతో వినోదాన్నిచ్చే ప్రణయరస చిత్రం

ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరి వారి

★ బాజీగర్ ★

నటీనటులు:

నిరూపరాయ్, జైరాజ్, హెలెన్, తివారీ, నాజ్, షమ్మీ, మజ్నూ, సుందర్

దర్శకత్వం: నానాభాయ్ భట్

సంగీతం: చిత్రగుప్త

అశోక్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

— జగత్ పిక్చర్స్ రిలీజ్ —

(Trupix)